

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 25 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :335 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఆట బొమ్మల తయారీ రంగానికి అద్భుత భవిష్యత్ : మోదీ

న్యూఢిల్లీ : దేశంలో బొమ్మల తయారీ పరిశ్రమను ప్రోత్సహిస్తూ.. ఈ రంగంలో భారత్ వాటాను పెంచాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. టాయ్ కథాన్-2021 వర్చువల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దేశం కోట్లాది రూపాయల విలువైన 80 శాతం బొమ్మలను దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చడం ముఖ్యమన్నారు. ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో సుమారు వంద బిలియన్ డాలర్ల వాటా కాగా.. భారత్ వాటా 1.5 బిలియన్ డాలర్లు మాత్రమే ఉందన్నారు. ఈ సందర్భంగా బొమ్మల ప్రాముఖ్యతను తెలిపారు. 'పిల్లల మొదటి పాఠశాల కుటుంబమైతే.. తొలి పుస్తకం, మొదటి నేస్తాలు బొమ్మలువ అన్నారు. దేశంలో బొమ్మల తయారీ పరిశ్రమలకు ఊతమివ్వాలని, ప్రపంచ స్థాయి మార్కెట్‌ను సృష్టించేందుకు కృషిచేయాలన్నారు. ఆట బొమ్మల తయారీ రంగానికి అద్భుత భవిష్యత్ ఉంద ఉ ందన్నారు. కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ సైతం హాజరయ్యారు. టాయ్‌కాథన్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, మహిళా, శిశు అభివృద్ధి, ఎంఎస్‌ఎంఈ, డీపీఐఐటీ, వస్త్ర మంత్రిత్వ శాఖ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతో పాటు ఏఐసీటీఈలు సంయుక్తంగా నిర్వహించాయి.




## ఎస్ఈసీగా నీలం సాహ్ని నియామకంపై వేసిన పిటిషన్ ఉపసంహరణ



అమరావతి: రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నీలం సాహ్ని నియామకాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పిటిషనర్ తన పిల్‌ను విత్‌డ్రా చేసుకున్నట్లు అతడి తరఫు న్యాయవాది గురువారం కోర్టుకు తెలిపాడు. ఈ క్రమంలో ఈ పిటిషన్ డిస్పోజ్ చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.వారం రోజుల క్రితం నీలం సాహ్ని నియామకానికి సంబంధించిన జీవోను రద్దు చేయాలంటూ విజయవాడకు చెందిన గుర్రం రామకృష్ణ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పూర్తి వివరాల్లేకుండా ఎందుకు పిల్ వేశారని ప్రశ్నించింది. పిల్ దాఖలు చేయడమంటే ఆషామాషీ అయిపోయిందని వ్యాఖ్యానించింది. వాయిదా కోసం న్యాయవాది పదే పదే అభ్యర్థించడంతో ధర్మాసనం అందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌దారు తన పిల్‌ను ఉపసంహరించుకున్నాడు.

## పాస్‌పోర్ట్ సేవా దివస్.. సిబ్బందిని మెచ్చుకున్న విదేశాంగ మంత్రి

న్యూఢిల్లీ: ఇవాళ పాస్‌పోర్ట్ సేవా దివస్. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. కరోనా సెకండ్ వేవ్ సమయంలో పాస్‌పోర్ట్ సేవల్లో తమశాఖ ఉద్యోగులు అత్యున్నత ప్రమాణాలు పాటించినట్లు ఆయన తెలిపారు. పౌరులకు నిర్దిష్ట కాలపరిమితిలోపే పాస్‌పోర్ట్‌లు అందజేసిన సిబ్బందిని ఆయన మెచ్చుకున్నారు. మహమ్మారికి ముందు ఎలా ఉండేదో.. త్వరలో అలాంటి స్థితికి చేరుకోనున్నట్లు ఆయన చెప్పారు. పాస్‌పోర్ట్ సర్వీస్ ప్రోగ్రామ్‌లో భాగంగా 174 భారతీయ ఎంబసీలను, కాన్సులేట్లను ఏకీకృతం చేసినట్లు ఆయన తెలిపారు. పాస్‌పోర్ట్ జారీ విధానాలను సరళతరం చేశామని, ఇంకా మరింత సులువుగా పాస్‌పోర్ట్ జారీ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కోవిడ్‌తో జరిగిన పోరాటంలో కొందరు పాస్‌పోర్ట్ కార్యాలయ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన వెల్లడించారు. వారి కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. అస్వస్థతకు గురై మళ్లీ విధుల్లో చేరిన ఉద్యోగుల స్ఫూర్తిని ఆయన ప్రశంసించారు.




# గృహ నిర్మాణం, జగనన్న కాలనీలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం(గృహనిర్మాణశాఖ)పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతి, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక, టిడ్కో ఇళ్లపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు. ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. కాలనీల్లో మ్యాపింగ్, జియో ట్యాగింగ్, జాబ్‌కార్డుల జారీ, రిజిస్ట్రేషన్ పనులు అన్నిచోట్ల దాదాపుగా పూర్తికావొచ్చాయని అధికారులు తెలిపారు. 3.03 లక్షల ఇళ్లు ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు పేర్కొన్నారు.జులై 10 కల్లా మొత్తం 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఆప్షన్‌లో భాగంగా ప్రభుత్వం కట్టే ఇళ్లు శ్రావణ మాసం ప్రారంభంకాగానే మొదలుపెడతామని అధికారులు తెలిపారు. జూన్ 2022 నాటికల్లా మొదటి విడత ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. నాణ్యత నిర్ధారణ కోసం ఇంజనీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఐఐటీలు ఇతర సంస్థల

### రూ.34 వేల కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు: సీఎం జగన్

సహకారంతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. అలాగే లే అవుట్ల వద్ద నీటి సదుపాయం, తదితర మౌలిక వసతుల కల్పనపైనా సీఎం సమీక్షించారు. రూరల్, అర్బన్ కలిపి 9,024 లే అవుట్లలో తాగునీరు, కరెంటు సదుపాయాలపై సీఎం సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే...:

ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నీళ్లు, కరెంటు సౌకర్యాలు ఏర్పాటులో ఏమైనా సమస్యలు ఉంటే శరవేగంగా పరిష్కరించాలని సీఎం ఆదేశం.. దీనిమీద మరింత ధ్యాస పెట్టండి. వారంరోజుల్లో అన్ని లే అవుట్లలో పనులు పూర్తికావాలి. ఇళ్ల నిర్మాణాన్ని దృష్టిలో ఉ ంచుకుని రవాణా ఛార్జీలు సహా ఇతరత్రా రేట్లు అమాంతంగా పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రూ.34వేల కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం అన్నది ఒక కల. గతంలో రాష్ట్రంలోకాని, దేశంలోకాని మౌలిక సదుపాయాల కల్పనకు ఇలా ఖర్చు చేసిన దాఖలాలు లేవు ఇంత పెద్ద లక్ష్యాన్ని గతంలో ఎవరూ ఆలోచన చేయలేదు దేవుడి దయ వల్ల ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాం. అవినీతికి తావుండకూడదు. నాణ్యతకు పెద్ద పీట వేయాలి. మనసా, వాచా, కర్మేణా ఈ పనుల పట్ల అధికారులు అంకితభావాన్ని ప్రదర్శించాలి. అప్పుడే ఈ కార్యక్రమాన్ని చేయగలుగుతాం. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన కూడా గతంలో ఎవరూ చేయలేదు. దీన్ని నిజం చేయాలని నేను తపన పడుతున్నాను. నా కల నిజం కావాలంటే మీ అందరి సహకారం కావాలి.మనందరి కల – పేదవాడి కల కావాలి నా కల మీ అందరి కల కావాలి. మనందరి కల పేదవాడి కల కావాలి. అప్పుడే ఈ కార్యక్రమం సాకారమవుతుంది. పేదవాడికి అత్యుత్తమ జీవన ప్రమాణాలు అందించాలన్నది మన లక్ష్యం. దేశం మొత్తం మనవైపు చూస్తోంది. పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా ఏర్పాటవుతున్న కాలనీలను మురికివాడలుగా కాదు, పేదవాళ్లకు మంచి ప్రమాణాలున్న ఆవాసాలుగా తీర్చిదిద్దాలి. దీనికి పై స్థాయి నుంచి కిందిస్థాయి అధికారి వరకూ సంకల్పంతో ముందుకు సాగాలి:నాణ్యత పై ఫిర్యాదులు, సలహాలకు ప్రత్యేక నెంబరు అవినీతికి తావులేని, నాణ్యతతో కూడిన పనులు చేయాలి: నాణ్యతపై ఫిర్యాదులు, సలహాలకు ఒక ప్రత్యేక నెంబరు ఏర్పాటు చేయా. దీనికి సంబంధించి ప్రతి లేఅవుట్‌లో ఒక బోర్డు ఏర్పాటు చేయాలి. దీని ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై కూడా ఎప్పటికప్పుడు సమీక్షించాలి. టిడ్కో ఇళ్లపైనా సీఎం సమీక్ష 18 నెలల కాలంలో 2,08,160 యూనిట్లు పూర్తిచేస్తామన్న అధికారులు దాదాపు రూ.10వేల కోట్లు వీటికోసం ఖర్చు చేస్తామన్న అధికారులు. ఈ సమీ సమావేశానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగ నాథరాజు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, గృహనిర్మాణశాఖ కార్యదర్శి రాహుల్ పాండే, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ నారాయణ భరత్ గుప్తా ఇతర ఉ న్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రత్యేక రైలులో సొంతూరికి రాష్ట్రపతి కోవింద్




న్యూఢిల్లీ : రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ శుక్రవారం ఉత్తరప్రదేశ్ కన్పూర్‌లోని తన స్వస్థలం పారౌఖ్‌కు వెళ్లనున్నారు. రైలు మార్గం ద్వారా సొంతూరుకి చేరుకోనున్నారు. ఈ పర్యటనలో ఆయన పరిచయస్తులతో పాటు కలిసి చదువుకున్న పాఠశాల మిత్రులను కలువనున్నారు. అయితే, 15 సంవత్సరాల తర్వాత భారత రాష్ట్రపతి రైలులో ప్రయాణించడం ఇదే మొదటిసారి. ఇంతకు ముందే రాంనాథ్ కోవింద్ సొంత గ్రామానికి వెళ్లాలనుకున్నా.. కరోనా మహమ్మారి కారణంగా సాధ్యం కాలేదని రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది.ప్రత్యేక రైలు శుక్రవారం ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి.. సాయంత్రం కాన్పూర్ చేరుకుంటుంది. కాన్పూర్ దేహాట్ మార్గంలోని జిన్జాక్, రురాల వద్ద ఈ ప్రత్యేక రైలు కొద్దిసేపు ఆగనుంది. ఇక్కడ నాటి పాత పరిచయస్తులను కలువనున్నారు. గ్రామాన్ని సందర్శించిన తర్వాత తిరిగి ఈ నెల 28న కాన్పూర్ సెంట్రల్ రైల్వేస్టేషన్ నుంచి రైలులో లక్నోకు చేరుకుంటారు. పర్యటన అనంతరం తిరిగి 29న ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరిగి రానున్నారు.ఇంతకు ముందు 2006లో అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఢిల్లీ నుంచి డెహ్రాడూన్‌కు ప్రత్యేక రైలులో ప్రయాణించారు. అక్కడ ఇండియన్ మిలటరీ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్నారు. అలాగే దేశ మొట్టమొదటి రాష్ట్రపతిగా పని చేసిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సైతం తరచూ రైలు ప్రయాణాలు చేశారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజేంద్రప్రసాద్ బీహార్ రాష్ట్రంలోని సివాన్ జిల్లాలోని తన జన్మస్థలమైన జిరాడీని సందర్శించారు. ఛప్రా నుంచి ప్రత్యేక రైలులో ప్రయాణించారు.

### దేశం లో గణనీయంగా తగ్గుతోన్న కరోనా కేసుల సంఖ్య

న్యూఢిల్లీ జూన్ 24 దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ జోరందుకోవడంతో కరోనా కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. గడచిన 24 గంటల్లో కొత్తగా 54 వేల 69 కరోనా కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో 68 వేల 885 మంది కరోనా నుంచి కోలుకున్నారు. దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 6 లక్షల 27 వేలు. వరుసగా 42 రోజుల తరువాత దేశంలో అతి తక్కువ కరోనా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం దేశంలో కరోనా నుంచి కోలుకుంటున్నవారి రేటు 96.61 శాతానికి పెరిగింది. అదే సమయంలో కరోనా వ్యాప్తి రేటు స్థిరంగా 5 శాతం కంటే తక్కువగా కొనసాగుతోంది.

## జప్తు చేసిన జగన్ అక్రమాస్తులను ట్రెజరీలో జమ చేయాలి : యనమల

అమరావతి జూన్ 24 జప్తు చేసిన జగన్ అక్రమాస్తులను ప్రభుత్వ ట్రెజరీలో జమ చేయాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు. మాల్యా, నీరవ్ మోదీ, చాక్సీ ఆస్తులు బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వపరం చేశారన్నారు. సీబీఐ అఫిడవిట్‌లో పేర్కొన్న జగన్ రూ.43 వేల కోట్ల అవినీతి సంపద ప్రజాపరం చేయాలని అన్నారు. జగన్ ఆర్థిక నేరాలకు అతని అఫిడవిటే అద్దం పట్టిందని వ్యాఖ్యానించారు. 47 పేజీల జగన్ అఫిడవిట్‌లో 18 పేజీలు ఆర్థిక నేరాల చిట్టానే ఉ ందన్నారు. డొల్ల కంపెనీలు పెట్టి నిధుల సమీకరణ, మనీలాండరింగ్ నేరాల్లో ఈ ముగ్గురితో జగన్ పోటీ పడుతున్నారన్నారు. 108 మంది వ్యక్తులు, 100 కు పైగా కంపెనీలు, నలుగురు మంత్రులు, 10 మంది ఐఏఎస్ అధికారులు, ఐదుగురు ఉ న్నతాధికారుల గూడుపుఠాణి అని ఆయన తెలిపారు. దేశంలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణం "జగన్ క్విడ్ ప్రొకో" అవినీతి అని అన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా జగన్ ఆర్థిక నేరాల చిట్టాలు ఉన్నాయని చెప్పారు. 5 ఏళ్లలోనే 11008 కోట్ల అవినీతి సంపద పెరగడం, రూ.10 షేర్‌ను రూ.1440 కు అమ్మడం ఎలా సాధ్యమని యావత్ ప్రపంచం విస్తుపోయిందన్నారు.ఆర్థిక నేరం హత్య కంటే ప్రమాదకరమని గతంలోనే సుప్రీంకోర్టు హెచ్చరించిందని గుర్తుచేశారు. జగన్ ఆర్థిక నేరాల విచారణలో ఏళ్ల తరబడి జాప్యం గర్హనీయమని మండిపడ్డారు. ఇంకా జప్తు చేయని జగన్ అవినీతి సంపదను కూడా వెంటనే జప్తు చేయాలని డిమాండ్ చేశారు. జప్తు చేసిన దాదాపు రూ.10 వేల కోట్లను ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలన్నారు. బ్యాంకులకు మోసం చేసిన సొమ్ము బ్యాంకుల పరం చేసినట్లే, ప్రజలను మోసం చేసిన సొమ్ము ప్రజల పరం చేయాలని యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు.



## ఏపి లో ఇంటర్ పరిక్షల పై
# సుప్రీం కోర్ట్ సీరియస్



న్యూఢిల్లీ జూన్ 24 ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇవాళ వార్నింగ్ ఇచ్చింది. 12వ తరగతి పరీక్షలను ఆ రాష్ట్రం ఇప్పటి వరకు రద్దు చేయలేదు. పరీక్షలను నిర్వహిస్తామని కోర్టులో ఏపీ ఓ అఫిడవిట్‌ను సమర్పించింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం సీరియస్‌గా రియాక్ట్ అయ్యింది. ఒకవేళ పరీక్షలు నిర్వహిస్తే, దాని వల్ల ఒక్కరు మరణించినా.. కోటి పరిహారం ఇవ్వాలని కోర్టు తన తీర్పులో హెచ్చరించింది. కొన్ని రాష్ట్రాలు ఇలాంటి నిబంధన పాటిస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం చెప్పింది. ఏపీలో బోర్డు పరీక్షలను రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టు ఈ హెచ్చరిక

### పరీక్షల వల్ల ఒక్కరు మరణించినా.. రూ.కోటి పరిహారం ఇవ్వాలి

చేసింది.మహమ్మారి వేళ పరీక్షలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకుందని, దానికి సంబంధించిన డాక్యుమెంట్‌ను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. రాష్ట్రంలోని 5.2 లక్షల మంది విద్యార్థులను 34 వేల రూముల్లో ఎలా కూర్చోబెడుతారో వివరించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోర్టు కోరింది. ప్రతి ఒక రూమ్‌లో కనీసం 18 మంది విద్యార్థులను కూర్చోబెట్టనున్నట్లు ఏపీ ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. సెకండ్ వేవ్‌లో ఏం జరిగిందో చూశామని, పలు రకాల వేరియంట్లు దాడి చేస్తున్న సమయంలో మీరెందుకు ఇలా నిర్ణయం తీసుకున్నారని కోర్టు అడిగింది. పరీక్షల నిర్వహణకు 15 రోజులసమయం సరిపోతుందని కోర్టు ప్రశ్నించింది.

## సత్వర వ్యాక్సినేషన్‌కు సహకారం
### పార్టీ శ్రేణులకు సోనియా పిలుపు

న్యూఢిల్లీ : వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తిస్థాయిలో సాగేలా పార్టీ క్రియాశీలక పాత్ర పోషించాలని కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ గురువారం పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. కరోనా వ్యాక్సిన్ తీసుకునేందుకు ఎవరైనా వెనకాడితే వారికి నచ్చచెప్పాలని సూచించారు. థర్డ్ వేవ్ తలెత్తితే ఎదుర్కొనేందుకు దేశం సంసిద్ధంగా ఉండాలని మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు సానుకూల చర్యలు చేపట్టాలని కోరారు. పలు రాష్ట్రాల పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఏఐసీసీ ఇన్‌ఛార్జులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.ఈ ఏడాది చివరికి దేశ జనాభాలో 75 శాతం మందికి రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తయ్యేలా ప్రభుత్వంపై పార్టీ శ్రేణులు ఒత్తిడి పెంచాలని సోనియా పిలుపు ఇచ్చారు. వ్యాక్సిన్ల సరఫరాపైనే సత్వర వ్యాక్సినేషన్ ఆధారపడినా కేంద్రంపై ఒత్తిడి పెంచడం కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ ఒత్తిడితోనే దేశవ్యాప్తంగా ఉచిత వ్యాక్సినేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. వ్యాక్సిన్ పట్ల ప్రజల్లో విముఖతను పోగొట్టడంతో పాటు వ్యాక్సిన్ వృధాను అరికట్టాలని సోనియా కాంగ్రెస్ శ్రేణులను కోరారు.



# సంపాదకీయం

**శుక్రవారం 25 జూన్ 2021**

## రాష్ట్రపతి కావాలని కలలు కంటున్న శరద్ పవార్

షనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్ సీపీ) అధినేత శరద్ పవార్, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇటీవల భేటీ జాతీయ రాజకీయాల్లో సంచలనం కలిగించింది. పార్టీ 22 వ వార్షికోత్సవం సందర్భంగా ముంబయిలోని పవార్ నివాసం 'సిల్వర్ ఓక్' లో జరిగిన ఈ సమావేశంపై ఎవరికి తోచిన రీతిలో వారు విశ్లేషించుకున్నారు. దేశ రాజకీయాల్లో దిగ్గజనేత, ప్రముఖ రాజకీయ వ్యూహకర్త మధ్య మూడు గంటలకు పైగా మధ్యాహ్న విందు జరిగినప్పుడు సహజంగానే జాతీయ, రాజకీయ అంశాలపైచర్చ జరుగుతుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం అనంతరం జరిగిన పవార్- ప్రశాంత్ భేటీ ప్రాధాన్యం కలిగి ఉంటుంది. దీంతో మళ్లీ శివసేన- కమలం పార్టీ మధ్య స్నేహంచి చిగురిస్తుందేమోనన్న అనుమానం పవార్ కు కలగడం సహజం. మహారాష్ట్రలోని మహావికాస్ అగఢీ సర్కారులో శరద్ పవార్ పార్టీ కీలక భాగస్వామి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయ పరిణా?మలపై ఇద్దరూ చర్చించి ఉంటారన్న విశ్లేషణ ఉంది. లేదు 2024 ఎన్నికల్లో మోదీని ఎదుర్కొనే వ్యూహంపై ఇద్దరు నేతలూ అభిప్రాయాలు పంచుకున్నారన్న వాదనా ఉంది. ప్రశాంత్ కిషోర్, శరద్ పవార్ వరస భేటీలు చర్చనీయాంశమయ్యాయి. ఈరోజు పవర్ బీజేపీయేతర పార్టీలతో సమావేశం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.వచ్చే ఏడాది జులైలో జరిగే రాష్ట్రపతి ఎన్నికల్లో తాను పోటీ చేస్తే ఎలా ఉంటుందన్న అంశంపై ప్రశాంత్ కిషోర్ తో శరద్ పవార్ చర్చించారన్న వాదన రాజకీయ వర్గాల్లో బలంగా వినపడుతోంది. సమకాలీన రాజకీయాల నేపథ్యంలో దీనిని తోసిపుచ్చలేం. మూడుసార్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రంలో పీవీ హయాంలో రక్షణ మంత్రిగా, మన్మోహన్ హయాంలో వ్యవసాయ మంత్రిగా, బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ క్రికెట్ కంట్రోల్ ఇండియా) అధ్యక్షుడిగా పనిచేసిన శరద్ పవార్ రాజకీయాల్లో సీనియర్ నేత. 80ఏళ్లు పైబడిన శరద్ పవార్ ఆరు దశబ్దాల నుంచి క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. సుదీర్ఘ అనుభవశాలి అయిన శరద్ పవార్ కు ప్రధాని పీఠం అధిష్టించాలన్న కోరిక చిరకాలంగా ఉంది. 1991లోనే పీవీ బదులు తనకు ప్రధాని పదవి తనను వరిస్తుందని అంచనా వేశారు. చివరకు సోనియాతో విభేదించి కాంగ్రెస్ ను వీడి సొంత పార్టీ ఎన్సీపీ పెట్టుకున్న తరవాత ప్రధాని పదవిపై పూర్తిగా ఆశలు వదులుకున్నారు. ఒక ప్రాంతీయపార్టీ అధినేతకు ప్రధాని పదవి చేపట్టే అవకాశం రాదని అనుభవపూర్వకంగా గ్రహించారు.దీంతో ఆయన చూపు సర్వోన్నతమైన రాష్ట్రపతి పదవిపై పడింది. వచ్చే ఏడాది జులైలో ఈ పదవికి ఎన్నిక జరగనుంది. ఈ అత్యున్నత పదవికి విపక్షాల ఏకాభిప్రాయ అభ్యర్థిగా బరిలోకి దిగాలన్నది శరద్ పవార్ ఆలోచన. సమకాలీన రాజకీయాల్లో పవార్ అంతటి సీనియర్ నాయకుడు మరొకరు లేరు. విధానాలు, సిద్ధాంతాలతో సంబంధం లేకుండా వివిధ పార్టీల నేతలతో ఆయనకు వ్యక్తిగతంగా చక్కటి సంబంధాలు ఉన్నాయి. అంతేకాక పవార్ కు సిద్ధాంతాల బాదరబందీ అంటూ ఏమీ లేదు. ఎవరితో అయినా, ఏ పార్టీతో అయినా ఇట్టే కలసి పోగలరు. ప్రస్తుతానికి రాష్ట్రపతి ఎన్నికల్లో భాజపాను ఓడించడం కష్టమే. కానీ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో కీలకమైన యూపీ, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం చూస్తే యూపీ, దాని పక్కనే ఉన్న ఉత్తరాఖండ్ ల్లో మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకగలదన్న నమ్మకం బీజేపీకే లేదు. పశ్చిమ రాష్ట్రమైన గోవాలోనూ అదే పరిస్థితి. పంజాబ్ లో అసలు అవకాశమే లేదు. మణిపూర్ ప్రాధాన్యం తక్కువే. ఈ ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకుంటే రాష్ట్రపతి ఎన్నిక బీజేపీకి నల్లేరు మీద నడక కాదు.కొద్ది నెలల్లో రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలతో సభలో బీజేపీ బలం తగ్గే అవకాశం ఉంది. ఎలక్టోరల్ కాలేజీ దేశ అధ్యక్షుడిని ఎన్నుకుంటుంది. ఎలక్టోరల్ కాలేజీలో రమారమి 10, 98, 930 ఓట్లుంటాయి. సగానికి పైగా ఓట్లు తెచ్చుకున్న వారే విజేతగా నిలుస్తారు. తన అంచనాలు నిజమైతే తాను బలమైన అభ్యర్థిని అవుతానని, విజేతగా నిలవడం కూడా అసాధ్యమమీ కాదన్నది శరద్ పవార్ విశ్వాసం. ఇప్పుడు ఈ దిశగానే పావులు కదుపుతున్నారు

# మంత్రి పదవిపై కోటి ఆశలు

నెల్లూరు, జూన్ 24, (న్యూస్ పల్స్)నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వైసీపీలో సీనియర్ నేతగా ఉన్నారు. జగన్ పార్టీ పెట్టిన వెంటనే టీడీపీ నుంచి వచ్చిన తొలి నేత ఆయనే. అందుకే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అంటే జగన్ కు ప్రత్యేక అభిమానం. ఈసారి కేబినెట్ విస్తరణలో నల్లపురెడ్డికి చోటు ఉంటుందా? లేదా? అన్న చర్చ జోరుగా సాగుతుంది. అయితే పార్టీ వర్గాల సమాచారం ప్రకారం ఈసారి ఖచ్చితంగా నల్లపురెడ్డికి జగన్ కేబినెట్ లో బెర్త్ దొరుకుతుందని తెలుస్తోంది.ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సీనియర్ నేత కావడం, జగన్ నే నమ్ముకుని పార్టీలోకి రావడం వంటివి ఆయనకు ప్లస్ అంటున్నారు. తొలి దశలోనే ఆయనకు మంత్రి పదవి దక్కాల్సి ఉంది. అయితే సామాజిక సమీకరణాల కారణంగా తొలి దఫా మంత్రివర్గంలో చోటు లభించలేదు. దీనిపై నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కొంత అసంతృప్తిగానే ఉన్నారు. ఇంకో ఆరు నెలల్లో మంత్రి వర్గ విస్తరణ ఉంది.దీంతో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ప్రస్తుతం మౌనంగా ఉన్నారు. ఎలాంటి వివాదాల జోలికి పోవడం లేదు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఈసారి మంత్రిపదవి పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. జగన్ ను నమ్మి వచ్చిన తనకు అన్యాయం చేయరని ఆయన సన్నిహితుల వద్ద కూడా వ్యాఖ్యానిస్తున్నారు. జగన్ ను నేరుగా కలవకపోయినా తన మనసులో మాటను ఆయనకు చేరవేసినట్లు ఆయన వర్గీయులు చెబుతన్నారు.నెల్లూరు జిల్లాలో రెడ్డి సామాజికవర్గం ఎక్కువ. ప్రస్తుత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిని తొలగించి ఆయన స్థానంలో మరొకరిని నియమించాల్సి ఉంటుంది. కానీ మేకపాటిని కొనసాగిస్తూనే ఆ జిల్లాలో జగన్ మరో రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రి పదవి ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతోనే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిలో ఆశలు పెరిగాయి. మిగిలిన జిల్లాల్లో బీసీ ఇతర వర్గాలకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. దీంతో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఈసారి మంత్రి పదవి గ్యారంటీ అన్న టాక్ జిల్లాలో జోరుగా నడుస్తుంది.

అనిల్ కు చెక్ పెడతారనే ప్రచారం

జగన్ కేబినెట్‌లో ఫైర్ బ్రాండ్ మంత్రులు చాలామందే ఉన్నారు. తమదైన శైలిలో పార్టీ కోసం నిలబడుతూ, ప్రత్యర్థులకు చెక్ పెట్టే మంత్రుల్లో అనిల్ కుమార్ యాదవ్ కూడా ఒకరు. నెల్లూరు సిటీ నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, జగన్ కేబినెట్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న అనిల్ రాజకీయాల్లో దూకుడు ప్రదర్శిస్తుంటారు. సందర్భాన్ని బట్టి పరుష పదజాలం సైతం వాడుతూ, ప్రత్యర్థులపై విరుచుకుపడుతుంటారు. జగన్ కేబినెట్లో ఉన్న ఫైర్ బ్రాండ్ మంత్రుల్లో అనిల్ కూడా ఒకరు. జగన్‌పై ప్రత్యర్థి పార్టీ నేతలు ఈగ కూడా వాలనివ్వకుండా అనిల్ కుమార్ యాదవ్ ఎదురు దాడికి దిగుతుంటారు.ఇలా ప్రత్యర్థులపై దూకుడు ప్రదర్శించే అనిల్ కుమార్ యాదవ్ తన సొంత నియోయజకవర్గంలో దూకుడుగా ఉన్నారా? అంటే?ఉన్నారనే చెప్పొచ్చు. ఓ వైపు మంత్రిగానే ఉంటూ, మరోవైపు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి సేవలు చేస్తున్నారు. మంత్రిగా ఉండటంతో నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు మరింత అడ్వాంటేజ్ కానున్నాయి. ఇలా నెల్లూరు సిటీలో అనిల్ కుమార్ యాదవ్ మరింత బలం పెంచుకుంటున్నారు. 2014లోనే భారీ మెజార్టీతో గెలిచి సత్తా చాటారు. మొత్తంగా దశాబ్దంన్నర కాలంగా అనిల్ ఇక్కడ పాతుకుపోయారు.ఇంత బలంగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్ కు చెక్ పెట్టాలంటే ప్రత్యర్థి టీడీపీ నుంచి అంతే బలమైన నాయకుడు కావాలి. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడు ఉండాలి. అలాగే నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలి. ఇక ఈ విషయాల్లో ఎలాంటి లోటు చేయకుండా టీడీపీ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దూసుకెళున్నారనే చెప్పొచ్చు. 2019 ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్ మీద మాజీ మంత్రి నారాయణ స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. ఓడిపోయాక రాజకీయాలకు దూరం జరిగారు. దీంతో చంద్రబాబు, కోటంరెడ్డిని రంగంలోకి దించారు. బాలయ్యతో సన్నిహితంగా ఉండే కోటంరెడ్డి, నెల్లూరు సిటీ నియోజకవర్గంలో దూకుడు కనబరుస్తున్నారు.జిల్లాలో మిగతా టీడీపీ నాయకులు పెద్దగా నోరువిప్పకపోయినా సరే, కోటంరెడ్డి మాత్రం వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడుతూనే ఉన్నారు. అసలు జిల్లాలో టీడీపీకి అసెంబ్లీలో ప్రాధినిత్యమే లేదు. ఓడిపోయాక ఆరేడుగురు ఇన్‌చార్జ్‌లు అసలు ప్రజల్లోకి వెళ్లడం లేదు. వీరందరికి కంటే కూడా కొత్తగా ఇన్‌చార్జ్‌గా వచ్చిన కోటంరెడ్డి మాత్రం అనిల్ కుమార్ యాదవ్ తో ఢీ అంటే ఢీ అనే రేంజ్‌లో వ్యవహరిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలోనే సమస్యలపై పోరాటం చేస్తూ, మంత్రి అనిల్‌పై విమర్శలు చేస్తున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ అధికారంలో ఉండటం, తాను మంత్రిగా ఉండటంఅనిల్ కుమార్ యాదవ్ కు కలిసొచ్చే అంశం. మాజీ మంత్రి నారాయణ కంటే కూడా కోటంరెడ్డే అనిల్‌కు సరైన ప్రత్యర్థి అన్న టాక్ అయితే ఆయన ఇప్పటికే సొంతం చేసుకున్నారు. మరి వచ్చే ఎన్నికల్లో కోటంరెడ్డి పై చేయి సాధిస్తారా ? లేదా ? అన్నది చూడాలి.

# ఏపీ మంత్రుల్లో గుబులు

విజయవాడ, జూన్ 24, (న్యూస్ పల్స్)పీలోని జగన్ కేబినెట్ మంత్రుల మధ్య ఆసక్తికర చర్చ సాగింది. కొన్ని విషయాలు అంతే.. మనం సైలెంట్ గా ఉండాలి.. ఎవరూ నోరు విప్పొద్దు..! అని సీనియర్ మంత్రులు జూనియర్లకు హితవు పలికారట. దీంతో విషయం కొంత ఆలస్యమైనా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో మంత్రులను మారుస్తారు.. అనేది అందరికీ తెలిసిందే. అయితే.. అది ఎప్పుడు ఉంటుంది.. ఎలా చేస్తారు? ఎవరిని తీసుకుంటారు? అనేది కూడా సస్పెన్స్‌గానే ఉంది. అయితే మరో మూడు, నాలుగు నెలల్లో ఈ మార్పు ఉండడంతో చాలా మంది మంత్రుల్లో ఎక్కడా లేని టెన్షన్, ఆందోళన అయితే నెలకొంది. ఎవరు జగన్ కేబినెట్ ఉంటారు ? ఎవరు అవుట్ అవుతారన్నదానిపై అధికార పార్టీ, ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఒక సమావేశంలో మంత్రులు చర్చించుకున్నారట.క్రమంలో విజయవాడ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు.. నన్ను మార్చేస్తే.. ఎవరిని తీసుకుంటారు? అని సీనియర్ మంత్రిని ఒకరిని అడిగితే.. ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారని తెలిసింది. ఇదే ప్రశ్న మరికొందరు అడగ్గా.. ఆయన ఇదే సమాధానం చెప్పడంతోపాటు.. కొన్ని విషయాలపై సైలెంట్‌గా ఉండాలని.. సీఎం జగన్ మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేమని ఆయన వ్యాఖ్యానించారట. దీనికి కొనసాగింపుగా మరో సీనియర్ మంత్రి మాట్లాడుతూ.. అసలు కేబినెట్ మార్పు ఉండకపోవచ్చు కూడా అనడంతో అక్కడున్నోళ్లు కాస్త షాక్ తిన్నారట.అదేసమయంలో ఇంకో సీనియర్ మంత్రి, జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే సీమకు చెందిన నేత మాట్లాడుతూ.. మీ పని మీరు చేసుకోండి.. మార్పుల గురించి ఇప్పుడే మాట్లాడొద్దు! అని చెప్పుకొచ్చారట. అదేసమయంలో మీడియాతో మాట్లాడేటప్పుడు

కొందరు మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై సీఎం జగన్ సీరియస్‌గా ఉన్నారని ఆయన చెప్పడం కొసమెరుపు. అయితే.. ఎవరిని ఉద్దేశించి ఇలా వ్యాఖ్యానించారనేది మాత్రం తెలియకపోయినా.. మంత్రుల విషయంలో మాత్రం జగన్ ఏం చేస్తారనేది ఆసక్తిగా మారింది.గోదావరి జిల్లాలకు చెందిన ఓ సీనియర్ మంత్రికి మంత్రి పదవి ఇచ్చేందుకే జగన్‌కు ఇష్టం లేకపోయినా ఆయన చేసిన లాబీయింగ్‌తో ఇవ్వాల్సి వచ్చింది. అదే సామాజిక వర్గం నుంచి జగన్ కోసం ఎన్నో త్యాగాలు చేసిన మరో ఎమ్మెల్యేకు జగన్ రెండున్నరేళ్ల తర్వాత పదవి ఇస్తానని చెప్పారు. అయితే ఇప్పుడు ఈక్వేషన్లు మారడంతో ఆ సీనియర్ మంత్రి తనను మార్చరని చెప్పుకుంటున్నారు. ఏదేమైనా మంత్రి పదవుల్లో మార్పులకు సమయం ముంచుకొస్తోన్న వేళ ఎవరి లెక్కల్లో వారు మునిగి తేలుతున్నారు.

## మూగ ప్రాణాలకు వైద్య సేవలు

కడప, జూన్ 24, (న్యూస్ పల్స్)మూగప్రాణులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పశువులు, గొర్రెలు, మేకల యజమానులు, పెంపకం దారులకు ఆసరాగా నిలిచేందుకు వైఎస్సార్ పశు సంరక్షణ పథకానికి శ్రీకారం చుట్టారు. ఆరోగ్య సంరక్షణ కార్డులు అందించి పశువులు, గొర్రెలు, మేకల ఆరోగ్యాన్ని సంరక్షించనుంది. జిల్లా వ్యాప్తంగా యానిమెల్ హెల్త్‌కార్డుల ద్వారా లక్షమంది పశుసంద కలిగిన రైతులకు, గొర్రెల యజమానులకు, కాపరులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందులో 75 వేల పెద్దపశువులు, 25 వేల మంది గొర్రెలు, మేకల యజమానులకు, కాపరులకు దీని ద్వారా కార్డులందించనున్నారు. గ్రామ సచివాలయానికి అనుసందానంగా పశువైద్య సహాయకులు ఉంటారు. సమస్యల పరిష్కారం కోసం పశుసవర్ధకశాఖ 085?00?00?1962, రైతుభరోసా కేంద్రాల టోల్‌ఫ్రీ నంబరు 1907కు కాల్ చేయవచ్చు.జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష పశువులకు హెల్త్ కార్డులు అందించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ నిర్ణయించింది. కార్డుల్లో ప్రధానంగా పశువుల ఆరోగ్య సంరక్షణ కు చర్యలు, కృత్రిమ గర్భధారణ, సూడి పశువులు, దూడలు, టీకాలు, పశుపోషకాలు, పశుసంపద వివరాలను నమోదు చేస్తారు. రైతుభరసా కేంద్రాల వద్ద పశువుల బోనులు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 620 కేంద్రాల వద్ద వీటిని ఈ బోన్లు నిర్మించారు.వైఎస్సార్ పశు నష్టపరిహార పథకాన్ని పునరుత్పాదక దశలో 2 నుంచి 10 ఏళ్ల వయసున్న ఆవులు, 3 నుంచి 12 ఏళ్ల వయసున్న బర్రెలకు వర్తింప చేస్తారు. పశువు మరణిస్తే మేలుజాతి స్వదేశీ ఆవు ఒక్కింటికి రూ.30 వేలు, దేశవాళీ బర్రె మరణిస్తే రూ.15వేల పరిహారం అందిస్తారు. ఏడాదికి ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.1.50లక్షల వరకు పరిహారం పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆరునెలల నుంచి ఆపై వయసున్న గొర్రెలు, మేకలకు పథకం వర్తింపచేశారు. ఒకేసారి మూడు నుంచి అంతకన్నా ఎక్కువ జీవాలు మరణించినప్పుడు పథకాన్ని అందిస్తారు. ప్రతి జీవానికి రూ.6వేలతో ఏడాది కుటుంబానికి గరిష్టంగా రూ.1.20లక్షల వరకు పరిహారం అందుతుంది.

# టీడీపీ ఎందుకు మైనస్సావుతోంది

గుంటూరు, జూన్ 24, (న్యూస్ పల్స్)యువతకు ప్రాధాన్యం ఇస్తాం.. వారినే పార్టీలో కీలక పదవుల్లో నియమిస్తాం.. అంటూ.. టీడీపీ అధినేత చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. కానీ, వాస్తవంలోకి వచ్చే సరికి మాత్రం సీనియర్లు, వృద్ధులు, 50 ఏళ్ల పైబడిన వారినే నియమిస్తున్నారు. వారి సలహాలు, సూచనలు తీసుకుంటే.. తన పంథాలో ముందుకు సాగుతున్నారు. దీంతో టీడీపీలో యువతకు ప్రాధాన్యం ఎప్పుడు? అనే ప్రశ్న కొన్నేళ్లుగా అలానే నిలిచిపోయింది. ఇటీవల పలు జిల్లాల్లో పార్లమెంటరీ నియోజకవర్గాల కమిటీలు పూర్తయ్యాయి. ఈ కమిటీలు చూసిన పార్టీ నేతలు నెత్తి నోరు బాదుకుంటున్నారు. ప్రతి కమిటీలో 50 % మంది వృద్ధులే ఉన్నారు.కానీ, అధికార పార్టీ వైసీపీని తీసుకుంటే.. సీఎం జగన్.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన గత ఎన్నికల్లోనే ఎంపీలు, ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది యువకులకు, ఉన్నత విద్యావంతులకు సీట్లు ఇచ్చి ఎంపీలు, ఎమ్మెల్యేలను చేశారు. ఇక ఇటీవల స్థానిక సంస్థల పదవుల విషయంలోనూ యువత, మహిళలే ఎక్కువుగా ఉండేలా చూసుకున్నారు. ఇక వచ్చే ఎన్నికల నాటికి 55-60 ఏళ్లు దాటిన వారిని పక్కన పెట్టే చర్యలను ఆయన చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.అదే సమయంలో మహిళల్లోనూ 50 ఏళ్లలోపు వారే ఎక్కువగా ఉన్నారు. దీంతో వైసీపీలో యువరక్తం ఎక్కువగా నే ఉందనే టాక్ వస్తోంది. ఇక, ఇదే ఫార్ములాను మరింత పెంచి.. పార్టీలో వృద్ధవాసనలు లేకుండా చేసుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇటీవల కాలంలో నామినేటెడ్ పోస్టులను వృద్ధులు, 50 ఏళ్లు పైబడిన వారితోనే ఫిలప్ చేస్తున్నారు. దీంతో వచ్చే ఎన్నికల నాటికి యువతకు 75 శాతం టికెట్లు ఇవ్వాలనే వ్యూహాన్ని జగన్ రెడీ చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇందులో రెండు కోణాలు ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు.ఒకటి యువత అయితే.. ప్రజలతో నేరుగా కనెక్ట్ అయ్యేందుకు ఎలాంటి పరిస్థితి వచ్చినా.. ప్రజలకు అండగా ఉండేందుకు అవకాశం ఉంటుంది. అదేసమయంలో అధినేత జగన్‌ను ఎదిరించడం, ఆయన మాటలను లక్ష్య పెట్టకపోవడం అనే ప్రశ్న తలెత్తదు. వారి బెదిరింపులు పనిచేయవు.. వారు అంత సాహసం కూడా చేయరు. ఈ వ్యూహాల నేపథ్యంలో జగన్ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే.. చంద్రబాబు మాత్రం ఆదిశగా ఇంకా చర్యలు ప్రారంభించకపోవడంపై పార్టీలో విస్మయం వ్యక్తమవుతోంది. ఆయన కేవలం మాటలు చెపుతూ చేతల్లో మాత్రం పాత పంథాలోనే వెళుతుండడంతో పార్టీ పట్ల యువతతో నిరాశ, నిస్పృహలే వ్యక్తమవుతున్నాయి.

## పురందరేశ్వరి బీజేపీలో ఇమడలేకపోతున్నారా

విశాఖపట్టణం, జూన్ 24 , (న్యూస్ పల్స్)కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నాయకురాలు..దగ్గుబాటి పురందేశ్వరి యాక్టివ్ అయ్యేదెప్పుడు ? ఆమె నోరు విప్పేదెప్పుడు ? పార్టీలో కీలకంగా మారేదెప్పుడు ? ఇదీ.. బీజేపీలో జరుగుతున్న చర్చ. బీజేపీ విధానాల ప్రకారం.. ఇప్పుడు కొందరు వాయిస్ విప్పుతున్నా.. ఓ వర్గం మీడియా తమను పట్టించుకోవడం లేదని .. కమలం పార్టీ రాష్ట్ర నేతలు విమర్శిస్తున్నారు. అయితే.. ఈ విమర్శలకు సదరు కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి మాత్రం అతీతం. ఆమె వ్యాఖ్యలను వక్రీకరించడం లేదా.. వేరే కోణంలో రాయడం అనేవాటికి మెజారిటీ మీడియా వ్యతిరేకం.దీంతో పురందేశ్వరి చేసే రాజకీయ కామెంట్లకుఎంతో ప్రాధాన్యం ఉంది. అయితే.. ఆమె మాత్రం గడప దాటి బయటకు రావడం లేదని అంటున్నారు. కొన్నాళ్ల కిందటి వరకు పార్టీలో తనకు గుర్తింపు లేదని భావించిన పురందేశ్వరి.. కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. అయితే.. జాతీయ స్థాయిలో పార్టీలో పదవి ఇచ్చిన తర్వాత కూడా పురందేశ్వరి మౌనంగానే ఉంటున్నారు. దీంతో ఆమె ఎప్పుడు నోరు విప్పుతారు ? అనేది ప్రధాన ప్రశ్నగా ఉంది. వాస్తవానికి పురందేశ్వరి 2014, 2019 రెండు ఎన్నికల్లో బీజేపీ అధిష్టానం లోక్‌సభ సీటు ఇచ్చింది. రాజంపేట, వైజాగ్ నుంచి పోటీ చేసిన ఆమె ఓడిపోయారు.ఈ రెండు సార్లు కూడా పోటీ చేయడం పురందేశ్వరికి ఇష్టం లేకపోయినా గత్యంతరం లేని పరిస్థితుల్లో పోటీ చేసి ఓడిపోయారు. అయితే.. రాజ్యసభ లేదా.. నామినేటెడ్ పదవి అయినా తనకు దక్కుతుందనే ఆశతో .. బీజేపీ బాట పట్టిన పురందేశ్వరి.. దీనికి భిన్నంగా కేంద్రంలోని బీజేపీ వ్యవహరించడంతో ఒకింత అసహనంతోనే ఉన్నారు. అయితే పార్టీ పదవి ఇచ్చినా ఆమె అంత హ్యాపీగా లేరనేది వాస్తవం. దీనికి తోడు.. అధికార పార్టీ వైసీపీ నేతలతో పురందేశ్వరి కుటుంబానికి ఉన్న సంబంధాలు.. వ్యాపార లావాదేవీలు వంటివి కూడా వైసీపీ సర్కారుపై విమర్శలు సంధించేందుకు అడ్డుపడుతున్నాయని తెలుస్తోంది.పైగా వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ పుంజుకుంటుందనే ఆశలు అందరిలోనూ ఎలా ఉన్నాయో.. పురందేశ్వరికి కూడా అలానే ఉన్నాయి. దీంతో ఆమె భవిష్యత్ వ్యూహంపై తర్జన భర్జన పడుతున్నారని, వచ్చే ఎన్నికలు కూడా దాటి పోతే.. ఇక, క్రియాశీల రాజకీయాలకు దూరమైనట్టేనని.. పురందేశ్వరి ఆలోచిస్తున్నాని.. ఈ క్రమంలో అవసరమైతే.. ఏదైనా సంచలన నిర్ణయం తీసుకున్నా..ఆశ్చర్యం లేదని తెలుస్తోంది. ఏ పార్టీని ప్రత్యర్థిని చేసుకుని విమర్శలు చేసేందుకు ఆమె ఇష్టపడడం లేదని అంటున్నారు. ఇదీ.. సంగతి..!



# ఆగస్టులో విశాఖకు రాజధాని

విశాఖపట్టణం, జూన్ 24, (న్యూస్ పల్స్)న్నో ముహూర్తాలు, మరెన్నో ఆలోచనలు. గత రెండేళ్లలో ఒకే ఒక అంశం మీద ఆకాశం భూమి కలిపేలా జరిగిన చర్చలు. ఏపీలో మూడు రాజధానుల వ్యవహారం కథ ఎక్కడ ఉంది అంటే కోర్టులలో అని సమాధానం వస్తుంది. ఒక వైపేమో జగన్ దూకుడు చేస్తున్నారు. ఆయన పాలన సగానికి వచ్చేసినా అమరావతిలోనే ఉండిపోవడం అసహనాన్ని కలిగిస్తోందిట. తన మార్క్ పాలన, తాను కోరుకున్న చోట నుంచి సాగించాలన్నది జగన్ పంతంగా ఉంది. దాని కోసం ఈసారి ఆరు నూరైనా జరగాల్సిందే అంటున్నారు జగన్.ఆగస్ట్ నెలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. స్వాతంత్ర దినోత్సవం అదే నెలలో జరుగుతుంది. అలాగే శ్రావణ మాసం కూడా ఆ నెలలోనే వస్తుంది. వేడుకలు, పండుగలకు ఆలవాలమైన నెలగా చెబుతారు. అటువంటి ఆగస్ట్ లో మంచి ముహూర్తాన విశాఖ నుంచి పాలన చేయాలని జగన్ తలపోస్తున్నారు అన్నది తాజా టాక్. రాజధాని తరలిరావడానికి కోర్టు అడ్డంకులు చాలా ఉన్నాయి. కానీ జగన్ ఒక్కరే వస్తే ఏ గొడవా లేదు. పైగా సీఎం క్యాంప్ ఆఫీస్ కూడా రెడీ అవుతోంది కాబట్టి సాగర నగరంలో ఉంటూనే జగన్ చల్లని పాలన అందిస్తారట. అలా ఇండిపెండెన్స్ డే వేళ జగన్ విశాఖ నుంచే జెండా ఎగరేస్తారు అంటున్నారు.ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల విషయంలో తొలిసారిగా ఒక పాలక వర్గం రగులుతున్న సూచనలు కనిపిస్తున్నాయట. చంద్రబాబుని కాదని జగన్ని తెచ్చుకున్న తమకు వరస షాకులే తగులుతున్నాయని వారు వాపోతున్నారు. జగన్ చెప్పిన హామీలు నెరవేరలేదు అన్నది వారి అసలు బాధ. 11వ పీయార్సీని జగన్ ఆమోదించలేదు అని ఉద్యోగులు మండిపడుతున్నారు. ఇక పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుకుంటున్నారు. దాంతో పాటు అమరావతిలోనే రాజధాని ఉంటే బాగుంటుందని తమ లోపలి మాటను బయటపెడుతున్నారుట.చంద్రబాబు అమరావతికి ఉద్యోగులను రప్పించడానికి అనేక తాయిలాలు ఇచ్చారు.

దాంతో పాటు ఇదే రాజధాని అని అక్కడ అప్పులు చేసి మరీ ప్లాట్లు కొనుక్కున్నారు. దాంతో వారు ఇపుడు విశాఖ అంటే ససేమిరా అన్న పరిస్థితి ఉందిట. ఇక అమరావతి అభివృద్ధి చెందితే తమ ప్లాట్లకూ విలువ వస్తుందని వారి ఆలోచనట. జగన్ విశాఖ వెళ్లినా ఆయనతో వివిధ శాఖ వారు మెల్లగా రావాల్సిందే. ఇక మూడు రాజధానుల విషయం కోర్టులో తెమిలితే అంతా చలో విశాఖ అనాల్సిందే. మరి జగన్ వెంట ఏ హామీ లేకుండా ఎగిరిపోవడానికి సచివాలయ ఉద్యోగులు సిద్ధంగా లేరు అన్న మాట అయితే ఉంది. జగన్ కి అన్నీ అనుకూలం అయినా ఉద్యోగ వర్గాలు కనుక మొరాయిస్తే కథ అడ్డం తిరుగుతుంది అంటున్నారు. విశాఖ వెళ్లే ఉత్సాహంలో జగన్ మౌలిక విషయాలని కనుక పరిష్కరించుకోకపోతే అదే రేపటి రోజున పెద్ద దెబ్బ అవుతుంది అన్న మాట కూడా వినిపిస్తోంది.

## కోటరిని తయారు చేసుకుంటున్న లోకేష్



విజయవాడ, జూన్ 24, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన స్థాయి ఆయనకు అర్థమయిందనే అనుకోవాలి. కర్నూలు జిల్లా పర్యటనలో నారా లోకేష్ ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారాయి. దీంతో వైసీపీ నేతలు నారా లోకేష్ పై మాటల దాడికి దిగారు. లోకేష్ పై మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకూ వార్నింగ్ లు ఇచ్చారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకూ వైసీపీ నేతలు నారా లోకేష్ పై ఫైర్ అయ్యారు.అయితే ఇదే సమయంలో నారా లోకేష్ పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు టీడీపీ సీనియర్ నేతలు ఎవరూ పట్టించుకోలేదు, కనీసం ఖండించనూ లేదు. నారా లోకేష్ కు అండగా నిలబడాలన్న ఆలోచన సీనియర్ నేతలకు ఎవరికీ కలగలేదు. దేవతోటి నాగరాజు, దివ్యవాణి వంటి నేతలు మాత్రం ఖండించారు. వీరికి ప్రజల్లో పెద్దగా ప్రజాదరణ లేదు. ఇంతకీ నారా లోకేష్ విషయంలో సీనియర్ నేతలు ఎవరూ జోక్యం చేసుకోకపోవడానికి కారణాలపై చర్చ జరుగుతోంది.నారా లోకేష్ మంత్రిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన నాటి నుంచి సీనియర్లను పక్కన పెట్టారు. తన కంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని తయారు చేసుకునేందుకు ఆయన ఎక్కువ సమయం కేటాయించారు. అప్పట్లో సీనియర్ మంత్రుల శాఖల విషయంలో కూడా నారాలోకేష్ జోక్యం చేసుకున్నారని తెలిసింది. అప్పట్లో హోంమంత్రిగా ఉన్న నిమ్మకాయల చినరాజప్ప తప్పమ మిగిలిన అందరూ లోకేష్ వ్యవహార శైలిని అంతర్గతంగా తప్పు పట్టిన వారే.ఇప్పుడు పార్టీ ఓటమి తర్వాత కూడా పార్టీ వ్యవహారాల్లో, జిల్లా రాజకీయాల్లో నారా లోకేష్ జోక్యం ఎక్కువయిందంటున్నారు. జిల్లాలో తన వర్గం నేతలకు నేరుగా ఫోన్ చేసి ఆయన మాట్లాడుతుండటం పార్టీలో ఉన్న సీనియర్ నేతలకు రుచించడం లేదు. తమకు లోకేష్ బాబు ఫోన్ చేశారని వారు చెబుతుంటే సీనియర్లు విస్మయం చెందుతున్నారట. అనేక జిల్లాల్లో ఇదే పరిస్థితి. అందుకే లోకేష్ పై వైసీపీ నేతలు మాటల దాడి చేస్తున్నా సీనియర్లు నోరు మెదపకపోవడానికి వారిలో ఉన్న అసంతృప్తే కారణమంటున్నారు.

## వాటర్ వార్...టీడీపీ లెక్కేంటీ

విజయవాడ, జే?న్ 24, (న్యూస్ పల్స్)తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల మధ్య నీటియుద్ధం మొదలయింది. ఇది ఎంతవరకూ దారితీస్తుందో తెలియదు. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలు వారివి. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారివి. అందుకే ఇద్దరూ తగ్గరు. లోపల ఎలా ఉన్నా బయటకు మాత్రం సవాళ్లు విసురుకోవడం షరా మామూలే. అయితే రెండు రాష్ట్రాల్లో అధికార పార్టీలే ఇందులో రాజకీయంగా లాభపడతాయి. ఇప్పటికే ఏపీలో నీటిపారుదల ప్రాజెక్టు విషయంలో జగన్ నిక్కచ్చిగా ఉంటారన్న ప్రచారం ఊపందుకుంది.ఇందులో రాజకీయంగా ఇబ్బంది పడేది తెలుగుదేశం పార్టీ మాత్రమే. బీజేపీ, జనసేనలు కూడా ఈ విషయంలో మౌనంగానే ఉన్నాయి. రాయలసీమకు నీళ్లందించేందుకు పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం సామర్థ్యాన్ని పెంచుతూ జగన్ తీసుకున్న నిర్ణయంపై కూడా తెలుగుదేశం పార్టీ ఎలాంటి స్టాండ్ తీసుకోలేదు. దీనిపై కడప జిల్లాకు చెందిన నేతలు పాజిటివ్ గా మాట్లాడితే వారికి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. ప్రాజెక్టుల విషయంలో ఎవరూ మాట్లాడవద్దని షరతు పెట్టారుజగన్, కేసీఆర్ లు కలసి తమను మరింత రాజకీయంగా బలహీనం చేసేందుకు ఆడే డ్రామాలో నీటి ప్రాజెక్టులు ఒకటని చంద్రబాబు పదే పదే పార్టీ సమావేశాల్లో చెప్పేవారు. వారి వలలో పడవద్దని కూడా చంద్రబాబు అనేక సార్లు హెచ్చరించారు. ఇప్పుడు రాజోలి బండ వ్యవహారం రెండు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. రాజోలు బండ దగ్గర కొత్తగా ఏపీ ప్రభుత్వం ఎనభై వేల క్యూసెక్కుల నీటిని తీసుకు వెళుతున్నారని తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారుఅయితే తమకు కేటాయించిన నీటిని మాత్రమే తాము వాడుకుంటామని, కొత్త ప్రాజెక్టులను తాము వేటినీ నిర్మించడం లేదని, పాత ప్రాజెక్టులనే మరమ్మత్తులు చేసుకుంటున్నామని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెబుతున్నారు. దీనిపై రగడ రోజురోజుకు ముదరుతుంది. అయితే ఈ వివాదం అధికార వైసీపీకి అడ్వాంటేజీగా మారుతున్నా తెలుగుదేశం పార్టీ నోరు మెదపలేని పరిస్థితుల్లో ఉంది. ఇటు బీజేపీ, జనసేనలు కూడా ఈ వివాదానికి దూరంగా ఉండటం విశేషం.

## అమాత్యులకు మంచి మార్కులే

కర్నూలు, జూన్ 24, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెండేళ్ల పాలన పూర్తయింది. మరో ఆరు నెలల్లో మంత్రి వర్గ విస్తరణ చేయనున్నారు. అయితే తొలిదఫా మంత్రులుగా బాధ్యతలను చేపట్టిన వారంతా మధ్యలో పదవి ఊడిపోకుండా బయటపడ్డవారే. రేపు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ఎవరు ఉంటారు? ఎవరు బయటకు వెళతారు? అన్నది పక్కన పెడితే మంత్రులపై జగన్ దాదాపు నమ్మకం ఉన్నట్లే అనుకోవాలి. జగన్ రెండేళ్ల కాలంలో కేవలం ఇద్దరు మంత్రులను మార్చారు.శాసనమండలి రద్దు ప్రకటన చేయడంతో మంత్రివర్గంలో ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణలను జగన్ మంత్రి పదవులకు రాజీనామా చేయించారు. వారిని రాజ్యసభకు పంపారు. వారి స్థానంలో వేణుగోపాల్, అప్పలరాజులను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అంతే తప్ప ఎవరినీ అవినీతి ఆరోపణలతో పదవుల నుంచి మంత్రులను జగన్ తొలగించలేదు. ప్రతి శాఖపై సీఎంవో కార్యాలయం కన్ను వేసి ఉండటంతో మంత్రులు ఎవరూ అవినీతి ఆరోపణల్లో చిక్కుకోలేదు.సీఎస్ఐ స్కామ్ లో అచ్చెన్నాయుడును అరెస్ట్ చేసినప్పుడు మంత్రి గుమ్మనూరి జయరాం పై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయన అనుచరులు, బంధువులు పేకాట శిబిరాలను నడుపుతున్నారన్న వార్తలు కూడా వచ్చాయి. అయితే తాను ప్రత్యేకంగా తెప్పించుకున్న నివేదికల ఆధారంగా జగన్ గుమ్మనూరి జయరాంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. జగన్ ఖచ్చితంగా జయరాంను మంత్రి వర్గం నుంచి తొలిగిస్తారని అప్పట్లో ప్రచారం జరిగినా జగన్ తనకున్న సమాచారం మేరకు చర్యలు తీసుకోలేదు.పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కేసీఆర్ తొలిదఫాలో రాజయ్యను, రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుంచి తొలిగించారు. అయితే జగన్ మాత్రం తొలి రెండున్నరేళ్ల కాలంలో తన మంత్రులు ఎవరిపైనా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

# ఆర్థిక శాఖలో పరేషాన్

విజయవాడ, జూన్ 24, (న్యూస్ పల్స్)మంత్రులుగా ఎవరున్నా క్యాబినెట్ లో జగన్ ఆల్ ఇన్ వన్ అన్నది తెలిసిందే. ప్రతీ రోజు పలు శాఖ మీద ఆయన సమీక్ష చేస్తారు. ఆయనే డైరెక్ట్ గా నిర్ణయాలూ తీసుకుంటారు. మొత్తానికి చాలా మంది మంత్రులు తమకు పెద్దగా పని లేదనే అనుకుంటారు. ఇదిలా ఉంటే ఆర్థిక మంత్రిగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అయితే ఏమంత సంతృప్తిగా లేరు అన్న మాట అయితే వినిపిస్తోంది. ఆయన ఇప్పటికి మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. రెండేళ్ళు కరోనాతో రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయింది. ఇక మరో వైపు సంక్షేమ కార్యక్రమాలు, ఆదాయానికి ఖర్చుకు కుదరని లింక్ తో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెగ పరేషాన్ అవుతున్నారుట.ఇక మరో అయిదారు నెలల్లో జగన్ మంత్రి వర్గం పునర్ వ్యవస్థీకరణ ఉంటుంది అంటున్నారు. దాంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి లాంటి వారికి బిగ్ రిలీఫ్ లభిస్తుందా అన్న చర్చ అయితే ఉంది. కర్నూల్ జిల్లా నుంచి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఈసారి కొనసాగించకపోవచ్చు అన్న టాక్ అయితే ఉంది. ఒకవేళ కొనసాగించినా ఆర్థిక శాఖ ఇవ్వరు అన్న మాట కూడా ఉంది. అయితే ఏపీలో అంతకంతకు పెరిగిపోతున్న అప్పులతో పాటు ఆదాయ మార్గాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన విషయంలో సీఎం ఏ రకమైన నిర్ణయం తీసుకున్నా ఓకే అన్నట్లుగా ఉన్నారుట.నిజానికి ఆర్థిక శాఖ అంటే చాలా పెద్ద బాధ్యత. మూడేళ్ళ క్రితం జీఎస్టీ ప్రవేశ పెట్టాక రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు తెగ ఆయాసం వస్తోంది. ఆదాయమంతా పన్నుల రూపేణ కేంద్రానికి జమ అవుతోంది. అక్కడ నుంచి అడిగి తెచ్చుకోవడం ఒక సమస్య అయితే రాష్ట్రాలలో ఉన్నంతలో ఆదాయ మార్గాలు పెంచుకోవడం మరో సమస్య. ఇక కరోనా తో అన్ని రాష్ట్రాలూ కుదేల్ అయ్యాయి. దాంతో పాటుగా సంక్షేమం మీద అంతా పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక మంత్రిగా నిభాయించుకుని రావడం అంటే పెను సవాలే అంటున్నారు. ఇక ఏపీ లాంటి రాష్ట్రాల సంగతి వేరేగా చెప్పేది కూడా లేదు. దాంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ అంటే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితో పాటు చాలా మంది వెనకడుగే వేస్తున్నారు అంటున్నారు.కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే ఆర్థిక శాఖను నిర్వహిస్తూంటారు. ఇక ఏపీ వరకూ చూస్తే అన్ని విషయాల మీద పూర్తి అవగాహన ఉన్న జగనే ఈ శాఖను స్వయంగా చూసుకుంటే బెటర్ అన్న మాట కూడా పార్టీలో ఉందిట. ఆదాయం లేని చోట అప్పులు దారుణంగా పెరిగిపోయిన నేపథ్యంలో మంత్రిగా ఎవరున్నా చేసేది లేదన్న చర్చ ఉంది. అదే జగన్ అయితే నేరుగా కేంద్రంతో మాట్లాడో మరో విధంగా చేసో ఏపీలో పాలనను గాడిన పెట్టగలరని అంటున్నారు. మొత్తానికి అచ్చిరాని శాఖల జాబితాలో ఆర్థిక శాఖ కూడా చేరిపోతోంది. జగన్ మెచ్చి మంత్రులుగా చేసినా విత్తం వద్దు చిత్తం ప్రభో అన్నట్లుగా వైసీపీలో సీన్ ఉందిట.

## భార్యపై దాడి చేసిన ఉన్మాది భర్త

రాజానగరంజూన్ 24, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం పెద్ద కొండేపూడిలో ఒక భర్త ఉన్మాదిలా మారి భార్యకు నరకం చూపించాడు. నిత్యం హింస పెట్టాడు. భార్య ఆశను భర్త కర్రి.అభిరామ్ ఒక గదిలో నిర్బంధించి దిండుతో హతమార్చడానికి ప్రయత్నించాడు. తాను కొన ఊపిరితో తప్పించుకున్నానని బాధితురాలు ఆశ మీడియాకు తెలియజేశారు. భర్త దాష్టికం పై భార్య పోలీసులను ఆశ్రయించగా ఆమెను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ఆశాకు వివాహమై నాలుగు సంవత్సరాలు అయింది. వీరికి ఒక బాలుడు ఉన్నాడు. గత మూడు సంవత్సరాల నుండి మామ, ఆడపడుచు, భర్త నానమ్మ వీరంతా ఏకమై చిత్ర హింసలకు గురి చేస్తున్నారని పిల్లాడి కోసం భరిస్తూ ఉన్నానని ఆశా చెప్పుకుంటూ వచ్చారు. ఇటీవల కాలంలో మండలంలో పలువురు పెద్దల సమక్షంలో న్యాయం కోసం ఆశ్రయించగా బాగానే చూసుకుంటానని మాయమాటలు చెప్పి నెల్లూరు జిల్లా వాసినైన బీసీ మైనార్టీకి చెందిన నాకు ఈ ప్రాంతంలో బంధువులు ఎవరూ లేకపోవడంతో నా జీవితం చిన్నాభిన్నమై పోయిందని కన్నీరుమున్నీరయ్యారు. మహిళా సంఘాలు అండగా నిలబడాలని ఆమె కోరారు. దీనిపై ప్రస్తుతం ఎస్సై వై.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.

# మార్కెట్ ను ముంచెత్తుతున్న నకిలీ విత్తనాలు

విజయవాడ, జూన్ 24, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు అలా ప్రవేశించాయో లేదో మళ్లీ నకిలీ విత్తనాల మకిలీ అంటుకుంది. ప్రతి సంవత్సరం మాది రిగానే ఈ వానాకాలంలోనూ ఈ మాయదారి విత్తనాల ముప్పు పొంచి ఉందని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్, పాలమూరు జిల్లాల్లో సోయాబీన్, కంది రైతాంగానికి నకిలీల బెడద పట్టుకోగా, ఇప్పుడిప్పుడే విత్తనాల కొనుగోళ్లు ప్రారంభించిన పత్తి రైతు కూడా ఈ నకిలీల బారిన పడే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ వానాకాలంలోనూ అధికార యంత్రాంగం అప్రమత్తంగా లేకపోతే అందరి కళ్లుగప్పి రాష్ట్రంలో ప్రతియేటా చెలామణి అయ్యే నకిలీ విత్తన మాఫియా యథేచ్ఛగా తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే అవకాశాలున్నాయని తెలుస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.70 లక్షల ఎకరాల్లో రైతులు సోయాబీన్ సాగు చేస్తుంటారు. ఇందులో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఎక్కువ సాగవుతుంది. ఇందుకు గాను 1.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కానీ, ప్రభుత్వం వద్ద 18 వేల క్వింటాళ్లే అందుబాటులో ఉండటంతో మిగిలిన విత్తనాల కోసం రైతులు వ్యాపారుల మీద ఆధారపడాల్సి వస్తోంది. దీంతో తెలంగాణ సీడ్స్ సంస్థ నిజామాబాద్ జిల్లాలోని పలు పీఏసీఎస్‌ల ద్వారా రెండు, మూడు రకాల కంపెనీల సోయాబీన్ విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేసింది. ఇందులో, వీకేర్ అగ్రిటెక్, అక్షయ అగ్రిటెక్ జేఎస్335 రకాల విత్తనాలు 10 నుంచి 15 శాతం కూడా మొలకెత్తలేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇవి నకిలీవేనని బల్లగుద్ది చెబుతున్నాయి.ప్రభుత్వ సంస్థలే మొలకెత్తని విత్తులను రైతులకు అంటగడితే పరిస్థితేంటని ప్రశ్నిస్తున్నాయి. ఇక పాలమూరు జిల్లాలో కంది విత్తన మాఫియా తన కార్యక్రమాలను ప్రారంభించింది. అలంపూర్ ప్రాంతంలో కాలం చెల్లిన కంది విత్తన ప్యాకెట్లు బయటపడ్డట్టు ఆరోపణలు వస్తున్నాయి. గతేడాది మార్చిలో పరీక్షించి 2019 నవంబర్ వరకు మాత్రమే గడువున్న విత్తనాలను ప్రస్తుతం రైతులకు అంటగడుతున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇవి కూడా పీఏసీఎస్‌ల ద్వారానే సబ్సిడీపై ఇస్తున్నారని, సొసైటీల్లో ఇచ్చే విత్తనాలే ఇలా ఉంటే ప్రైవేటు కంపెనీల పరిస్థితేంటని ప్రశ్నిస్తున్నారు. జర్మినేషన్ పూర్తిస్థాయిలో లేకుండానే విత్తనాల గడువు తేదీలను మార్చి అవే విత్తనాలను రీసైక్లింగ్ చేసి మార్కెట్‌లో అమ్ముతున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టాస్?క్‌ఫోర్స్ అధికారులు ఏం



చేస్తున్నారంటూ రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.నియంత్రిత వ్యవసాయంలో భాగంగా పత్తి సాగు పెంచాలని, రైతులను ఆ మేరకు ప్రోత్సహించాలని తెలంగాణ ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ విధానంలో స్పష్టంగా పేర్కొంది. దీంతో గతేడాది కంటే ఏకంగా 10 లక్షల ఎకరాల వరకు అదనంగా పత్తి సాగు పెంచాలని నిర్ణయించింది. అందుకోసం వ్యవసాయశాఖ అధికారులు పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నారు. అయితే పెరిగే పత్తి సాగును ఆధారం చేసుకొని రైతులను మోసం చేసేందుకు అక్రమార్కులు సన్నాహాలు చేసుకుంటున్నారు. నకిలీ విత్తనాలను అంటగట్టడం, నిషేధిత బీజీ?3 విత్తనాలను విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. గతంలో కూడా ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పత్తి, మిర్చి పంటలకు సంబంధించి పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలను విక్రయించడంతో రైతులు నష్టపోయిన అనుభవాలున్నాయి. అయితే, ఈ సందర్భాల్లో విత్తన కంపెనీలపై ఎలాంటి చర్యలు తీసుకోని కారణంగా యథేచ్ఛగా మళ్లీ మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు వచ్చేందుకు ఆస్కారం ఏర్పడిందని, అప్పట్లో విత్తులు అమ్మిన వ్యాపారుల నుంచి విత్తనాల రేటుకు డబుల్ రేటు రైతులకు ఇప్పించి వ్యవసాయ శాఖ చేతులు దులుపుకుందని రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా వాణిజ్య పంటల విత్తనాలు నాణ్యత ఉండేలా తగిన జాగ్రత్తలు ఇప్పుడే తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఆరేళ్లలో పత్తి సాగు విస్తీర్ణం ఏడాదికేడాదికి పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడం వల్ల కూడా సాగు పెరిగిందని అంచనా వేస్తున్నారు. పత్తి మద్దతు ధర పెరుగుతుండటంతో రైతుల్లో ఆశలు మరింత రేకెత్తాయి. దీంతోపాటు ఉత్పత్తి కూడా అమాంతం పెరుగుతుండటం గమనార్హం. సకాలంలో వర్షాలు కురవడం వల్లే దిగుబడులు మరింత పెరుగుతున్నాయని వ్యవసాయ శాఖ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2014?15లో పత్తి 42.32 లక్షల ఎకరాల్లో సాగైతే, 18.44 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చింది. గతేడాది ఏకంగా 54.45 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ఈ ఏడాది ప్రభుత్వం దాన్ని ఏకంగా 65 లక్షల ఎకరాలకు పెంచాలని నిర్ణయించింది. అంటే అదనంగా 10.54 లక్షల ఎకరాలు ఈ ఏడాది సాగు కానుంది. అందుకోసం ఈసారి పత్తి విత్తన ప్యాకెట్లు 1.30 కోట్లు అవసరం పడతాయని అంచనా వేశారు. దీనికి అదనంగా మరో 10 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామని కూడా అంటున్నారుఅయితే ఇప్పటివరకు దేశంలో బీజీ?1, బీజీ?2 పత్తి విత్తనానికి మాత్రమే అనుమతి ఉంది. బీజీ?2 పత్తి విత్తనం వేస్తున్నా గులాబీరంగు పురుగు ఆశిస్తుండటంతో బీజీ?3 రంగప్రవేశం చేసింది. బీజీ?2కు బీజీ?3 పత్తి విత్తనానికి తేడా గుర్తించలేని పరిస్థితి ఉండటంతో దీన్నే అవకాశంగా తీసుకొని కంపెనీలు, వ్యాపారులు నిషేధిత బీజీ?3ని రైతులకు అంటగడుతున్నారు. ఏడాదికేడాది బీజీ?3 సాగు చాపకింద నీరులా పెరుగుతోంది. రాష్ట్రంలో పత్తి చేలల్లో బీజీ?3 ఉన్నట్లు గతంలోనే నిర్ధారణకు వచ్చారు. అయితే మనదేశంలో బీజీ?3కి అనుమతి నిరాకరించడంతో దీన్ని అడ్డదారిలో విస్తరించే పనిలో కంపెనీలు నిమగ్నమయ్యాయి. ఈ నేపథ్యంలో అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులు, దళారులను గుర్తించడం, ఆయా గోదాములను పసిగట్టడం ద్వారా పత్తి, మిర్చి లాంటి వాణిజ్య పంటల రైతాంగం నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తాము అప్రమత్తంగానే ఉన్నామని వ్యవసాయ శాఖ కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి చెప్పారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్?క్‌ఫోర్స్ కమిటీలు క్రియాశీలంగానే పనిచేస్తున్నాయన్నారు. ఈ ఏడాది జూన్ 19 నాటికి నకిలీ విత్తనాలకు సంబంధించి 15 మందిపై 60 కేసులు, 122 మందిపై 420 కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇందులో 10,705 క్వింటాళ్ల పత్తి విత్తనాలను సీజ్ చేశామని, వీటి విలువ రూ.4 కోట్లకు పైగానే ఉంటుందని వెల్లడించారు. మరో రూ.4 కోట్లకు పైగా విలువ గల పలు రకాల పంటల విత్తనాలను అదుపులోకి తీసుకుని వాటికి సంబంధించి విచారణ జరుపుతున్నామని చెప్పారు.

# అనందయ్య మందు పంపిణీ

పలమనేరు ప్రజలు ప్రాణాలు కాపాడడమే ముఖ్య ధ్యేయం అని బిల్డర్ గణేష్ యాదవ్ పేర్కొన్నారు . నెల్లూరు జిల్లా కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేదం మందు పంపిణీలో భాగంగా గురువారంపలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలం నేలపల్లి గ్రామములో పదిమంది పాజిటివ్ కేసులకు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ ఇటువంటి కరోనా సంక్షోభంలో ప్రజలు అల్లాడుతుంటే తన ప్రాణం చలించిపోయి కష్టమైనా సరే ప్రజలు కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందని వివరించారు . అదేవిధంగా నేలపల్లి గ్రామానికి పాజిటివ్ కేసుల పరిశీలనకు వచ్చిన వైద్య సిబ్బందికి ఆశా వర్కర్లకు 15 ప్యాకెట్లు ఆయుర్వేద మందు పంపిణీ చేశామని మిగిలిన 15 ప్యాకేట్లను శుక్రవారం ఇక్కడికి వచ్చి అందిస్తామని తెలిపారు. కృష్ణ పట్నం ఆనందయ్య తన విన్నపాన్ని మన్నించి తొలివిడతగా 5000 ప్యాకెట్లు ఇచ్చారని వీటితో పదహైదు వేల మందిని? పాజిటివ్ కేసులనుండి విముక్తి చేయవచ్చని తెలిపారు . నియోజకవర్గంలో ఏ కుటుంబంలో ఏ వ్యక్తికైనా కరోనా పాజిటివ్ వచ్చిన వెంటనే తన నెంబర్ కు ఫోన్ చేసిన వెంటనే వారి ఇంటి వద్దకే మందు పంపిణీ చేయడం జరుగుతుందని ,ఎటువంటి ఆపద అయినా ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. పాజిటివ్ కేసులు ఉన్నట్లు ,సమాచారం ఇచ్చిన వైద్య సిబ్బందికి ,దగ్గరుండి సహకరించిన పంచాయతీ సర్పంచ్ ,ఆశా వర్కర్లు ,గ్రామ వాలెంటర్లు సచివాలయ సిబ్బందికి గణేష్ యాదవ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## 100 కోట్లు దోచుకొని నేడు అఖిలపక్ష మంటూ డ్రామాలు

నెల్లూరు పెన్నా నదిలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేసి రూ 100 కోట్ల అవినీతికి పాల్పడిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నేడు తన అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని బెంబేలెత్తి అఖిలపక్ష సమావేశం అంటూ కొత్త డ్రామాకు తెరతీశారు టిడిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్

### మంత్రి అనిల్ అవినీతి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నాం అఖిలపక్షం ముందే మీ అవినీతి నిరూపిస్తాం.. ఇది మా ఛాలెంజ్

### టిడిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు.. నెల్లూరు నగరంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం అనంతరం వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి అనిల్ అవినీతిని నిరూపించుకునేందుకు ఎక్కడైనా తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.. అఖిలపక్షం అయినా సరేనన్నారు.. పర్మిషన్ లు ఇచ్చి ఇరవై నాలుగు రోజులు మాత్రమే అయిందని గత తొమ్మిది నెలలుగా ఇసుక అక్రమ దందా సాగుతోందన్నారు... 30 మీటర్ల పెన్నా రీచ్ లో తవ్వకాలు చేశారని 1,50,000 క్యూబిక్ మీటర్ల ఇసుక బయటకు వెళ్లిందని కోటంరెడ్డి ఆరోపించారు.. తోలింది ఇసుక కాదు మట్టి అని మంత్రి శిబిరం కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.. మంత్రి అనిల్ కు దమ్ము ధైర్యం ఉంటే మాటలు చెప్పడం కాదని.. అఖిలపక్షం లోనే ఇసుకపై తేల్చుకుంటామని కోటం రెడ్డి ప్రకటించారు

## ఉద్యోగాలు ఇవ్వమని అడిగితే అరెస్టులు చేస్తారా?: సీపీఐ రామకృష్ణ

అమరావతి జూన్ 24 ఉద్యోగాలు ఇవ్వమని అడిగితే అరెస్టులు చేస్తారా? అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం జగన్‌కు రామకృష్ణ లేఖ రాశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతకు తమరిచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 2.35 లక్షల ఉద్యోగ ఖాళీలుంటే రెండేళ్ల తదుపరి కేవలం 10,143 ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం తగునా అని ఆయన మండిపడ్డారు. కర్నూలులో యువజన, విద్యార్థులను అరెస్టు చేసి సెల్లో నిర్బంధించి, నాన్బెయిలబుల్ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాల భర్తీకి నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు యువజన, విద్యార్థులపై పెట్టిన నాన్ బెయిలబుల్ కేసులను ఉపసంహరించాలని రామకృష్ణ లేఖలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల కు ప్రోత్సాహం

### నూజివీడు మామిడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య

నూజివీడు జూన్ 24, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య చెప్పారు స్థానిక గవర్నమెంట్ పాప్కార్న్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని పూల మాల కొండయ్య వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు పరిశ్రమలకు రైతులకు అందించడం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు రాష్ట్రంలో ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధికి రైతు పండించే పంట అధిక ఆదాయం లభిస్తుందని ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు రాష్ట్రంలో పరిశ్రమల పరిస్థితులు ఉన్నాయన్నారు రాష్ట్రంలో మామిడి అరటిటమో టామిర్చి కొబ్బరి తదితర పంటలకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా అధిక ఆదాయం సాధించవచ్చని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా నుండి వారు పండించిన పంటకు మెరుగైన ధర అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు సేవలందిస్తున్నా రు రాష్ట్రంలో గ్రామ స్థాయి నుండి రైతులకు అవసరమైన అన్ని అంశాలలో అందించేందుకు 10700 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు విత్తనాలు ఎరువులు పురుగుమందులు అందించడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని వీటితోపాటు పొలంబడి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు రైతులు పండించిన పంటను నిల్వ చేసుకునేందుకు రైతు భరోసా కేంద్రాలు వద్ద రెండు వేల గొడవలు నిర్వహించడం జరుగుతుందన్నారు రైతులు తమ ఉత్పత్తులను ప్రాథమికంగా స్టోరీ ప్రాసెసింగ్ గ్రేడింగ్ చేసుకోవచ్చన్నారు తమ ఉత్పత్తులకు రెండవ దశలో పూర్తి స్థాయి ప్రాసెసింగ్ చేసేందుకు ఈ సామర్థ్యం కలిగిన ప్రాసెసింగ్ పరిశ్రమలు కావాల్సి ఉందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మోహన్రావు ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ నూజివీడు వ్యవసాయ అధికారి చాముండేశ్వరి పాప్కార్న్ ప్రాసెసింగ్ సీఈఓ వై గంగాధర్ బాబు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల పట్టణంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో ఐదు అర్బన్ హెల్త్ సెంటర్ లు మంజూరు

## 3 అర్బన్ హెల్త్ సెంటర్లు ( వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్ )లాంఛనంగా ప్రారంభం

## నంద్యాల మున్సిపల్ చైర్మన్. షేక్ మబునిసా

నంద్యాల జూన్ 24( విభారె) నంద్యాల పట్టణంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో ఐదు అర్బన్ హెల్త్ సెంటర్ లు మంజూరు. అయినాయని అందులో3 అర్బన్ హెల్త్ సెంటర్లు లాంఛనంగా ప్రారంభించు చున్నాము అని నంద్యాల మున్సిపల్ చైర్మన్ షేక్ .మబునిసా అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలో శ్రీనివాస నగర్. గాంధీనగర్. ఎన్జీవోస్ కాలనీ లలోని అర్బన్ హెల్త్ సెంటర్లను నంద్యాల పురపాలక సంఘం అధ్యక్షురాలు షేక్ మా బున్నిసా . నంద్యాల మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం నంద్యాల పురపాలక సంఘం అధ్యక్షురాలు షేక్ .మబునిసా మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్య-వైద్యానికి పెద్దపీట వేసిందని మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రతి 40 వేల జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నారని అందులో భాగంగా మన నంద్యాలలో 4 కోట్ల రూపాయల వ్యయంతో ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరయ్యాయని అందులో మూడు సెంటర్లకు డాక్టర్లు వైద్య సిబ్బంది వచ్చారని అందుకొరకే ప్రజలకు మెరుగైన వైద్యం అందించుట కొరకు తాత్కాలిక భవనాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.12.11.13.35.36.39.43. వార్డులకు గాను శ్రీనివాస్ నగర్ లోని దనేల్ పురం గేటు దగ్గర ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ను. 32 రైతు నగరం 12ఉడుమలుపురం నకు సంబంధించి గాంధీ నగర్ నందు ఒక అర్బన్ హెల్త్ సెంటర్.16.17.18.20.21.23.29.13. వార్డు లకు సంబంధించి ఎన్జీవోస్ కాలనీ నందు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ను తాత్కాలిక భవనములో ప్రారంభించు చున్నాము అని అన్నారు. . నంద్యాల మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్య- ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందని .నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను ఆరోగ్య కేంద్రాలను సుందరంగా ఆధునీకరించి వార్డులోని ప్రజలకు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తుందని అందులో భాగంగానే గురువారం నాడు నంద్యాల పట్టణంలో మూడు హార్బర్ హెల్త్ సెంటర్లను తాత్కాలిక భవనాల్లో లాంఛనంగా ప్రారంభించుకున్నామని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ప్రమాణాలను పెంచుకునే విధంగా 40 వేల జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వార్డులోని వార్డు వాలంటీర్లు ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రజలు ప్రాథమిక వైద్యం కొరకు ఈ అర్బన్ హెల్త్ సెంటర్ కు వచ్చేలా ప్రజలను చైతన్య పరుస్తున్నారు అని అన్నారు. అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలు అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి మెరుగైన వైద్యం పొందేలా వారు మహిళలను చైతన్య పరుస్తున్నారు అని అన్నారు. వీరి వెంట కౌన్సిలర్ దేశం సులోచన. మునిసిపల్ కార్యాలయం సిబ్బంది మునిసిపల్ కౌన్సిలర్లు. సచివాలయ సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్న చాహత్ బాజ్ పేయ్

## నంద్యాల లో తొలి పోస్టింగ్

నంద్యాల జూన్ 24( విభారె) నంద్యాల సబ్ కలెక్టర్ గా చాహత్ బాజ్ పేయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్య నాద్ దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. చాహత్ బాజ్ పేయ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ ఐఐటి నుంచి బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో పట్టుబద్రురాలు. ఈమె 2019 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన ఏపి కేడర్ అధికారిణిగా ఉన్నారు. మహరాష్ట్ర లో పుట్టి పెరిగి సివిల్ సర్వీసెస్ లో 59 వ ర్యాంకు సాధించినారు. పశ్చిమ గోదావరి జిల్లాలో శిక్షణ ఐఏఎస్ గా ఉన్న చాహత్ బాజ్ పేయ్ కి నంద్యాల సబ్ కలెక్టర్ గా తొలి పోస్టింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వరకు 2018 సంవత్సర బ్యాచ్ కి చెందిన ఐఏఎస్ అధికారిణి కల్పన కుమారి నంద్యాల సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి పదోన్నతి పై విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) డిపార్టుమెంటు కు వెళ్లారు. ఆమె స్థానంలో ఇన్చార్జి ఆర్డీవో గా వెంకట నారాయణమ్మ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం మరోసారి నంద్యాల కు సబ్ కలెక్టర్ గా మహిళనే నియమించడం విశేషం.

# త్రాగునీటి కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

కళ్యాణదుర్గం జూన్ 24( విభారె) కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కార్మికుల డివిజన్ జనరల్ బాడీ సమావేశం శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం యూనియన్ కార్యదర్శి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా సిఐటియూ రాష్ట్ర నాయకుడు ఓబులు, జిల్లా కమిటీ సభ్యులు మన్నీల రామంజి, ,కళ్యాణదుర్గం సిఐటియూ డివిజన్ నాయకుడు అచ్యుత్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర నాయకుడు ఓబులు మాట్లాడుతూ త్రాగునీటి కార్మికుల సమస్యలను పరిష్కారించాలని అనేకసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు అందుకనే జులై 10న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపడుతున్నామన్నారు ప్రధానంగా 10 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాల్సి వుంది అయితే ముందువున్నటువంటి కాంట్రాక్టర్ కట్టాలి అని ఇప్పుడున్న కాంట్రాక్టర్ అంటూ కార్మికులకు అందాల్సిన పిఎఫ్ డబ్బులు అందకపోవడం .కరోనాతో మరణించిన వారికి 50 లక్షల భీమా వర్తింప చేయాలని,పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ డబ్బులు, మూడు నెలల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చెస్తున్నాం అలాగే ఏప్రిల్ నెల నుండి కొత్త వేతనాలు 21 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకుపోగా చాలామంది కార్మికులు కరోనా బారీన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు

# చక్కెర స్థాయిలను తగ్గించడానికి మరియు గుండెపోటును నివారించడానికి అల్లం,మీ రోజువారీ ఆహారంలో చేర్చండి



చక్కెర స్థాయిలను తగ్గించడానికి మరియు గుండెపోటును నివారించడానికి ఈ పదార్థాన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చండి ...! అల్లం రూట్ సాధారణంగా వివిధ రోగాలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. అల్లం మన ఆహారానికి ప్రత్యేకమైన రుచిని, వాసనను ఇస్తుంది మరియు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అల్లం అనేక ఔషధ లక్షణాల కారణంగా పురాతన కాలం నుండి ఉపయోగించబడింది. జలుబు యొక్క లక్షణాల నుండి ఉపశమనం నుండి ఆమ్లతను తగ్గించడం వరకు అల్లం యొక్క ఆరోగ్య ప్రయోజనాల జాబితా చాలా పొడవుగా ఉంటుంది. ఈ వ్యాసంలో అల్లం యొక్క అతి ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు మరియు మీ రోజువారీ ఆహారంలో చేర్చడానికి సరళమైన మార్గం గురించి మేము మీకు తెలియజేస్తాము. కణాల నష్టాన్ని నివారిస్తుంది కణాల నష్టాన్ని నివారిస్తుంది అల్లం అనేక ఇతర ఆహారాల కంటే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. దాని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ పరంగా దానిమ్మ మరియు బెర్రీలు మాత్రమే దానిని అధిగమిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడంలో సహాయపడతాయి. ఇది డయాబెటిస్, స్ట్రోక్ మరియు క్యాన్సర్ వంటి వ్యాధులతో సంబంధం కలిగి ఉంటుంది. జీవక్రియ ప్రక్రియల ద్వారా అనేక ఫ్రీ రాడికల్స్ ఏర్పడినప్పుడు ఆక్సీకరణ ఒత్తిడి ఏర్పడుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను స్థిరీకరించడానికి మరియు ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడానికి మరియు అనారోగ్యానికి గురికాకుండా నిరోధించడానికి సహాయపడతాయి. అధ్యయనం అధ్యయనం కీమోథెరపీని పొందిన క్యాన్సర్ రోగులపై అల్లంలోని యాంటీఆక్సిడెంట్ ప్రభావాలను 2017 లో నిర్వహించిన ఒక అధ్యయనం పరీక్షించింది. అందులో, రోజువారీ అల్లం సారం పొందిన రోగులలో ప్లేసిబో గ్రూప్ కంటే ఎక్కువ స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు మరియు తక్కువ స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నట్లు కనుగొనబడింది. అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ ఫ్రీ రాడికల్స్ అధిక వాపుకు కారణమవుతుంది, ఇది హానికరమైన సింథటిక్స్కు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. మీ శరీరం నయం అయినప్పుడు మంట పోతుంది. కానీ ఒక వ్యక్తికి యాంటీఆక్సిడెంట్ ఒత్తిడి ఉంటే, అది దీర్ఘకాలిక మంటను కలిగిస్తుంది. దీర్ఘకాలిక మంట గుండెపోటు మరియు ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక నొప్పి వంటి వ్యాధులకు దారితీస్తుంది. మోకాలి నొప్పి తగ్గిస్తుంది మోకాలి నొప్పి తగ్గిస్తుంది ఆరు వారాల పాటు రోజుకు రెండుసార్లు అల్లం టీ తీసుకున్న ఆర్థరైటిస్ ఉన్న రోగులు మంట వల్ల కలిగే మోకాలి నొప్పిని తగ్గించారని 2001 అధ్యయనం కనుగొంది. వికారం చికిత్సకు అల్లం సహాయపడుతుంది వికారం చికిత్సకు అల్లం సహాయపడుతుంది వికారం మరియు వాంతులు లక్షణాలను తగ్గించడానికి అల్లం సహాయపడుతుందనేది బాగా స్థిరపడిన వాస్తవం. ఉదయం అనారోగ్యంతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు ఇది సురక్షితమైన మరియు సమర్థవంతమైన పరిష్కారం. 2019 లో నిర్వహించిన ఒక చిన్న అధ్యయనంలో 250 మిల్లీగ్రాముల అల్లం గుళికలను నాలుగు రోజులు తీసుకున్న గర్భిణీ స్త్రీలు క్యాప్సూల్ తీసుకోని ఇతర మహిళల కంటే తక్కువ వికారం మరియు వాంతులు అనుభవించారని తేలింది. అల్లం రుతు నొప్పిని తగ్గిస్తుంది అల్లం రుతు నొప్పిని తగ్గిస్తుంది రుతు తిమ్మిరికి నివారణగా అల్లం అద్భుతాలు చేస్తుంది. ఇది మీ గర్భాశయాన్ని కుదించడం ద్వారా మరియు నొప్పిని కలిగించే రసాయనాలను అణచివేయడం ద్వారా నొప్పిని తగ్గిస్తుంది. ఒక అధ్యయనంలో, -2 తు చక్రం యొక్క మొదటి మూడు, నాలుగు రోజులలో నొప్పిని తగ్గించడంలో 750-2000 మి.గ్రా అల్లం పొడి కనుగొనబడింది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుంది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుంది టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుందని ఆధారాలు ఉన్నాయి.

# బెస్ట్ టీమ్‌తోనే ఆడాం.. కానీ క్రెడిట్ అంతా న్యూజిలాండ్‌దే!

సౌథాంప్టన్: వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లో ఓటమి తర్వాత తుది జట్టు ఎంపికను డిఫెండ్ చేసుకున్నాడు టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి. బెస్ట్ కాంబినేషన్‌తోనే బరిలోకి దిగామని చెప్పాడు. మ్యాచ్ ప్రారంభం కావడానికి ఒకరోజు ముందే ఇండియా టీమ్‌ను ప్రకటించింది. అయితే తొలి రోజు వర్షం కారణంగా టాస్ కూడా పడలేదు. వర్షం వల్ల అక్కడి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. టాస్ వేసే ముందు వరకూ తుది జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. అయినా కూడా ముందుగా ప్రకటించిన టీమ్‌తోనే కోహ్లిసేన బరిలోకి దిగింది. దీనిపై విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి కండిషన్స్‌లో ఇద్దరు స్పిన్నర్లను తీసుకొని కోహ్లి తప్పు చేశాడా అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి.చివరికి ఊహించిందే జరిగింది. నలుగురు పేసర్లతోనే బరిలోకి దిగిన న్యూజిలాండ్.. ఇండియన్ లైనప్‌ను రెండుసార్లు ఆలౌట్ చేయగలిగింది. అదే సమయంలో భారత బౌలర్లు మాత్రం పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. స్టార్ బౌలర్ బుమ్రా అయితే దారుణంగా విఫలమయ్యాడు. అయితే తాము మాత్రం అందుబాటులో ఉన్న బెస్ట్ టీమ్‌తోనే బరిలోకి దిగామని కోహ్లి అన్నాడు.

# అల్ట్రా రిచ్ లోదుస్తుల్లో అమెరికా కోడలు హల్చల్

ప్రియాంక చోప్రా జోనాస్ ఎన్నో ప్రఖ్యాత బ్రాండ్లకు ప్రచారకర్తగా కొనసాగుతున్నారు. తాజాగా గ్లోబల్ లోదుస్తుల బ్రాండ్ విక్టోరియా సీక్రెట్ బ్రాండ్ అంబాసిడర్ గా సలహాదారుగా ఎంపికయ్యారు. అవాస్తవ సౌందర్య ప్రమాణాలను నెలకొల్పి.. వాస్తవిక చిత్రణ వైపు పయనిస్తున్నందుకు తరచుగా విమర్శలు ఎదుర్కొంటున్న ప్రఖ్యాత విక్టోరియా సీక్రెట్ ఏంజిల్స్ భారతదేశానికి దూరమవుతోంది. అందుకే దేశీ గాళ్ ప్రియాంకతో పాటు లోదుస్తుల బ్రాండ్ ఒప్పందం చేసుకుంది. యుఎస్ ప్రో సాకర్ ప్లేయర్ లింగ-సమానత్వ కార్యకర్త మేగాన్ రాపినో.. బ్రెజిలియన్ ట్రాన్స్ జెండర్ మోడల్ వాలెంటినా సంపాయో... ప్లస్-సైజ్ మోడల్ పలోమా ఎలెసర్ సుడానీస్-ఆస్ట్రేలియన్ మోడల్ అడుత్ అకేచ్.. ఫ్రీస్టైల్ స్కైయర్ ఎలీన్ గు .. జర్నలిస్ట్ అమండా డి కాడెనెట్ తదితరులు ఈ బ్రాండ్ కి ప్రచారం చేస్తున్నారు.ఇంతకుముందులా కాకుండా ఇప్పుడు దేశ సంస్కృతిని బట్టి ప్రచారకర్తను ఎంపిక చేసామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ప్రపంచం మారుతుంటే దానికి తగ్గట్టు చేసిన మార్పు ఇది. పురుషులు ఏం కోరుకుంటున్నారో స్త్రీలు ఏమి కోరుకుంటున్నారో దానిని అందిస్తాం అని తెలిపారు.ఏంజిల్స్ ప్రఖ్యాత వి.ఎస్ షోకు పర్యాయపదంగా ఉండేది. లోదుస్తుల బ్రాండ్ మొదట ఏంజిల్స్ తో 90 ల చివరలో గిసెల్ బుండ్చెన్- టైరా బ్యాంక్స్- హెడీ క్లమ్ వంటి మోడళ్ల ప్రచారంతో మొదలైంది. ఇటీవలి కాలంలో మోడళ్లతో సహా ఇరినా షేక్.. జిగి హడిద్.. కెండల్ జెన్నర్.. బెల్లా హడిద్ ఈ ప్రదర్శనను 2018 వరకూ ప్రమోట్ చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ చేరువ కావడం మాకు చాలా కీలకం! ఒక వ్యవస్థాపక భాగస్వామిగా చుష్ట్రవమీ కలెక్టివ్ వ్యాపారానికి సలహాదారుగా ఇది నేను చేయాలనుకుంటున్నాను అని పీసీ తాజాగా వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ బ్రాండ్లలో ఒకదానిలో అర్థవంతమైన మార్పు తీసుకురావడంలో నా పాత్రపై సంతోషంగా ఉన్నాను. సమిష్టి కృషి తో ఇది సాధ్యం కావాలి అని అన్నారు. విక్టోరియా సీక్రెట్ వంటి హెరిటేజ్ బ్రాండ్ పరిణామం భవిష్యత్తు విజయాన్ని రూపొందించడంలో ఒక పాత్ర పోషించే అవకాశం నాకు ఉత్సాహం పెంచేది. క్రొత్త ప్రభావవంతమైన మార్గంలో ముందుకు సాగడానికి మేము కలిసి పనిచేస్తాం. ప్రజలందరినీ కలుపుకొని భవిష్యత్తులో డిజైన్లను అభివృద్ధి చేయడానికి నేను ఎదురుచూస్తున్నాను అని అన్నారు.



# టాలీవుడ్ గొప్పదని మా నాన్నే చెప్పారు: స్టార్ హీరోయిన్

సినీ ఇండస్ట్రీలో స్పెషల్ డేస్ వచ్చాయంటే సెలబ్రిటీలు అందరూ సోషల్ మీడియాలో వారి మెమోరీస్ షేర్ చేసుకుంటారు. తాజాగా నేషనల్ క్రష్ - టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన.. ఫాదర్స్ డే సందర్భంగా తన ఫాదర్ మదన్ గురించి సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం రష్మిక మందన అంటే కేవలం తెలుగు మాత్రమే కాదు. అటు తమిళం.. ఇటు హిందీలో కూడా ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే సంపాదించుకుంది. ఎందుకంటే ఆయా భాషల్లో అమ్మడు ప్రస్తుతం హీరోయిన్ గా సినిమాలు చేస్తోంది. కానీ ఏ భాషలో చేసినా రష్మికను స్టార్ హీరోయిన్ చేసింది మాత్రం టాలీవుడ్ ఇండస్ట్రీనే.అయితే కన్నడలో హీరోయిన్ గా కెరీర్ ప్రారంభించిన అమ్మడు ఛలో సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. కానీ రష్మిక తెలుగు సినిమాల్లో అడుగు పెట్టడానికి కారణం ఆమె తండ్రి మదన్ అని చెబుతోంది. కన్నడలో సినిమాలు చేసే టైమ్ లో టాలీవుడ్ ఇండస్ట్రీ నుండి ఛలో సినిమాలో అవకాశం వచ్చింది. కానీ ఆ టైంలో నాకు టాలీవుడ్ అంటే పెద్దఇండస్ట్రీ అని భయం వేసింది. కానీ నాకు మా నాన్న గారే ధైర్యం చెప్పి తెలుగు ఇండస్ట్రీ పై నమ్మకం కలిగేలా చేసి ప్రోత్సాహం అందించారని.. ఆయన కారణంగానే ఈరోజు తెలుగులో ఇంతమంది అభిమానం పొందుతున్నట్లు తెలిపింది. మొత్తానికి ఫాదర్స్ డే సందర్భంగా రష్మిక తన ఫాదర్ గురించి పోస్ట్ చేయడంతో ఫ్యాన్స్ కూడా ఖుషీ అవుతున్నారు.ప్రస్తుతం అమ్మడు కెరీర్ పరంగా పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ - క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మూడో సినిమా పుష్ప. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో రష్మిక హీరోయిన్. అలాగే శర్వానంద్ సరసన ఆడాళ్ళు మీకు జోహార్లు అనే సినిమా చేయనుంది. ఇక తమిళంలో ఓ సినిమా.. హిందీలో రెండు సినిమాలు చేస్తోంది. ఆల్రెడీ తమిళంలో డెబ్యూ హిట్ అందుకున్న రష్మిక..







# బాత్ టబ్బులో నీటు సుందరి.. గ్లామరస్ పోజు!



ఇండస్ట్రీలో హీరోయిన్స్ హిట్స్ పడితే వార్తల్లో కనిపిస్తారు. లేదంటే సోషల్ మీడియాలో కనిపిస్తారు అన్నట్లుగా మారాయి నేటి రోజులు. ఎందుకంటే సినిమా హిట్ అయితే స్పెషల్ స్టోరీస్ లో కనిపిస్తున్నారు. సినిమా ఫ్లాప్ అయితే కొంచం బ్రేక్ తీసుకొని ఇన్స్టాగ్రామ్ స్టోరీస్ లో కనిపిస్తున్నారు. అయితే సినిమాలున్నా లేకపోయినా హీరోయిన్స్ యాక్టీవ్ గా కనిపించే కామన్ ప్లాట్ ఫామ్ మాత్రం సోషల్ మీడియా. కానీ పెళ్లి వార్తలు వస్తే మాత్రం స్పెషల్ అవుతుంటారు. ఎందుకంటే టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ మెహరీన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు.ఎందుకంటే ఈ అమ్మడు పెళ్లి వార్తలు బయటపడినప్పటి నుండి వార్తల్లో హైలైట్ అవుతున్న సంగతి తెలిసిందే. 'కృష్ణగాడి వీరప్రేమగాథ' మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన మెహరీన్.. డెబ్యూ సినిమా హిట్ అవ్వడంతో మంచి క్రేజ్ దక్కించుకుంది. అలా ప్రారంభంలో హిట్ సినిమాలతో బిజీగా అయినప్పటికీ కొన్నేళ్లుగా సినిమాల్లో అరుదుగా కనిపిస్తుంది. మెహరీన్ పేరు గతేడాది కాలంగా అసలే వినిపించడం లేదు. 'ఎంతమంచివాడవురా' అనే ఫ్లాప్ తర్వాత పేరు వినిపించడమే కాదు మొత్తానికి కనిపించకుండా పోయింది. కానీ త్వరలోనే ఎఫ్3 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.అయితే అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టీవ్. అందుకే ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్స్ కు సంబంధించి ఫోటోలు పోస్ట్ చేస్తుంటుంది. అలాగే తాజాగా మెహరీన్ ఎల్లో డ్రెస్ లో స్టైలిష్ పిక్ పోస్ట్ చేసింది. అయితే ఆ పోస్ట్ ప్రత్యేకత ఏంటంటే.. అమ్మడు ఫోటోషూట్ బాత్ టబ్ లో చేయడమే. ఎల్లో ఫ్రాక్ లో లైట్ ఎల్లో మిక్సడ్ బాత్ టబ్ లో అమ్మడు రెట్టింపు అందంతో మెరిసిపోతుంది. అలాగే మేచింగ్ గోల్డెన్ ఫుట్ వేర్ కూడా ధరించి.. "ప్రతి ఒక్కరూ అందగత్తెలే కానీ లోపల.. బ్యూటీఫుల్" అంటూ కాప్షన్ జోడించి అటెన్షన్ సొంతం చేసుకుంటుంది. ప్రస్తుతం వయ్యారి ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

# ఈ రెడ్ చిల్లీ టూ మచ్ హాట్ గురూ!



సోషల్ మీడియా కారణంగా మరుగున పడిపోయిన హీరోయిన్లు సైతం అప్పుడప్పుడు కనిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇన్ స్టా ఫేస్ బుక్.. ట్విటర్ వంటి మాధ్యమాల ద్వారా మళ్లీ వెలుగులోకి వస్తున్నారు. సినిమాలకు రిటైర్ మెంట్ ఇచ్చిన తర్వాత ఏ రంగాల్లో స్థిరపడ్డారు అన్నది కూడా ఈ వేదికలపై చెప్పుకొస్తున్నారు.మేటి.. నాటి కథానాయికలు సైతం ఈ విషయంలో చాలా స్పీడ్ గా ఉంటున్నారు. తాజాగా కొత్త సంగతిని చెబుతూ పూనమ్ బజ్వా టచ్ లోకి వచ్చింది. 2005 నుంచి 2019 వరకూ తెలుగు అభిమానులకు టచ్ లో ఉన్న ఈ బ్యూటీ ఇటీవల ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో నటించింది. ఆ తర్వాత పెద్దగా టచ్ లో లేదనే చెప్పాలి.టాలీవుడ్ లో పూర్తిగా అవకాశాలు లేకపోవడంతో మలయాళం తమిళ భాషల్లో ప్రయత్నించింది. కొన్ని సినిమాలు కూడా చేసింది. ప్రస్తుతం మలయాళంలోనే ఒక సినిమా చేస్తోంది. అయితే తాజాగా పూనమ్ ఇన్ స్టాలో ఓ హాట్ ఫోటోని షేర్ చేసింది. 35 చేరువలో ఉన్న పూనమ్ రెడ్ హాట్ లుక్ లో మత్తెక్కించింది. ఎరుపు రంగు దుస్తుల్లో థై సొగసులతో పాటు ..టాప్ అందాల్ని ఎలివేట్ చేస్తూ కనిపించిన ఫోటోని అభిమానులతో పంచుకుంది. బబ్లీ గాళ్ల ఆ డ్రెస్ లో చూపరులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఆ ఫోటో సోషల్ మీడియాలో జోరుగా వైరల్ అవుతోంది.ఈ రెడ్ చిల్లీ చాలా హాట్ గురూ! అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక పూనమ్ బజ్వా టాలీవుడ్ లో 2005 లో 'మొదటి సినిమా' తో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కొందరు అగ్ర హీరోల చిత్రాల్లో...సపోర్టింగ్ రోల్స్ సహా కొన్ని పరిమిత బడ్జెట్ సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. కానీ స్టార్ హీరోయిన్ గా ఎదగలేకపోయింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**